TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం జనవరి 25, 2026 | సంపుటి :01 | సంచిక :10 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




# సంస్కరణల దేశంగా భారత్ ఎదుగుతోంది:

## రోజ్‌గార్ మేళాలో మోదీ



- సంస్కరణలు: భారత్ వేగంగా మారుతోందన్న సందేశం.
- గణాంకాలు: 61 వేల నియామకాలు అనే సంఖ్య పాఠకులను ఆకర్షిస్తుంది.
- భవిష్యత్తు: అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా యువతకు కలిగే ప్రయోజనం.

సంస్కరణల దేశంగా భారత్ ఎదుగుతోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఇందుకోసం పలు దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం పలు అవకాశాలు సృష్టిస్తోందన్నారు. రోజ్‌గార్ మేళా సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. మోదీ వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో 61 వేల మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్ గార్ మేళా కార్యక్రమం.. నేడు ఓ సంస్థగా మారింది. ఈ ప్లాట్‌ఫాం ద్వారా లక్షల మంది ఉద్యోగాలు పొందారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా భారత్ ఎదుగుతోంది. ప్రపంచంలో అత్యధిక యువ జనాభా మన దేశంలోనే ఉంది. వారికి సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. అందుకు నిబద్ధతతో పనిచేస్తున్నాం. పలు దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. దీంతో దేశ విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయి" అని మోదీ తెలిపారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 11 లక్షల మందికి పైగా యువతకు నియామక పత్రాలు అందజేసినట్లు ప్రధాన మంత్రి కార్యాలయం వెల్లడించింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

ఎయిరిండియాకు రూ.1,100కోట్ల బీమా సొమ్ము..!



2లో

## బెంగాల్‌లో 'సర్'..ఎందుకంత హడావుడి: ప్రశ్నించిన అమర్త్యసేన్



2లో

## స్వచ్ఛాంధ్ర మన జీవన విధానం కావాలి: చంద్రబాబు



నగరి: ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు.

"మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి.

పేజి 2లో

## సింగరేణిపై దుష్ప్రచారం...కట్టుకథలు



సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే

ఎవరి ప్రయోజనం కోసం..ఎవరు చేస్తున్నారు

ఒకరు కథనం..మరొకరు లేఖ...ఇంకొకరు విచారణ

వీరికి ఉన్న సబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి

సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం

అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం

మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి

మిగతాది 2లో

## టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలి: సీఎం రేవంత్



హైదరాబాద్: టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు.

## ధరణి పోర్టల్ ద్వారా భూములు కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం: మంత్రి పొంగులేటి



మిగతాది 2లో

హైదరాబాద్: ధరణి పోర్టల్ ద్వారా భూములు కబ్జా చేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము కాజేసిన వారిని వదిలేది లేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలు చేసిన ఘటనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. "పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు భూములు కాజేశారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. అనేక అవినీతి, అక్రమాలు జరిగినట్టు నివేదికలో స్పష్టమైంది. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 35 వేల లావాదేవీలు జరిగాయి. 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించాం. 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు. ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా నిర్వహిస్తాం" అని మంత్రి పొంగులేటి తెలిపారు.

## పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలి: హోంమంత్రి అనిత



### చట్టాలపై అవగాహనతోనే ఉజ్వల భవిష్యత్తు

కశింకోట: అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తేగాడ మోడల్ స్కూల్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానం కావాలని విద్యార్థులు కోరగా.. ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులతో కలిసి హోంమంత్రి కేక్ కట్ చేశారు. చిన్న పొరపాట్ల వల్ల విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేశ్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

## సీపీ సజ్జనార్ నోటీసులకు సమాధానం ఇస్తా: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



2లో

## కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్‌కు సిద్ధమా?: కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్: కేటీఆర్, హరీశ్‌రావు సహా అందరినీ సాక్షులుగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటన్నారు. సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లేనని.. ఇప్పటికైనా సిట్‌కు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుందన్నారు. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదని, ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్ కు సిద్ధమా? అని సవాల్ విసిరారు. దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, పేజి 2లో

## ఎనిమిది మంది మావోయిస్టుల లొంగుబాటు

రామగుండం: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట ఎనిమిది మంది మావోయిస్టు మిలీషియా సభ్యులు లొంగిపోయారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ.. మిగిలిన మావోయిస్టులంతా ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి పునరావాస పథకం ప్రయోజనాలను అందిస్తామని చెప్పారు.



# సంపాదకీయం

## అరుణ హరితం నియోగి జీవితం

స్వతంత్ర భారతదేశ చరిత్రలో పలువురు ప్రముఖ రాజకీయవేత్తల జీవితాలు హింసాత్మక మరణాలతో ముగిశాయి. తన తుది అరవైలలో ఇందిరాగాంధీ, తన నడిమి నలభైలలో రాజీవ్‌గాంధీ, తన మధ్య యాభైలలో ప్రమోద్ మహాజన్ దురంతాల పాలయ్యారు. సంజయ్‌గాంధీ, రాజేశ్ పైలట్, మాధవరావు సింధియా, వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితాలు విమాన లేదా రోడ్డు ప్రమాదాలలో అర్ధంతరంగా ముగిశాయి. ఈ దురదృష్ట నాయకులు మరో ఇరవై సంవత్సరాలు జీవించి ఉన్న పక్షంలో వారి రాజకీయ జీవితాలు ఎటువంటి మలుపు తిరిగి ఉండేవో కదా!ఈ ప్రస్తావిత రాజకీయ నాయకుల మరణాల కంటే, మన వ్యవస్థలోని దౌష్ట్యానికి అకాల మరణం పాలైన మౌలిక చింతనాశీలి, కార్మిక సంఘనాయకుడు శంకర్ గుహ నియోగి మృతితో భారతదేశానికి ఎక్కువ నష్టం వాటిల్లిందని నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను. నియోగి మరణం మన దేశంలో పౌర సమాజ ఉద్యమానికి చావుదెబ్బ అయింది. బహుశా, అది ఆ విఘాతం నుంచి ఇప్పటికీ కోలుకోనే లేదు.నియోగి 1991లో 48 ఏళ్ల వయసులో పెట్టుబడిదారుల కిరాయి గూండాల కిరాతకానికి బలయ్యారు. కార్మికుల్లో ఆత్మగౌరవాన్ని మేల్కొలిపి, తమ యజమానుల వలే తామూ ఈ దేశ సమాన పౌరులమనే చైతన్యాన్ని వారిలో రగుల్కొలిపిన నియోగి ఉనికిని ఆ ధనస్వాములు భరించలేకపోయారు. తమకు అడ్డుగా ఉన్న నియోగిని క్రూరంగా తొలగించుకున్నారు.గతంలో నేను ఇదే కాలమ్‌లో నియోగి గురించి రాశాను. అయినా మళ్లీ రాసి తీరాల్సిన సందర్భమిది. సామాజిక శాస్త్రవేత్త రాధికా కృష్ణన్ పుస్తకం 'హష్ట్రుఅఝితీ +బష్ట్రు చీఱఎశీస్త్రఱ : ఒ ూశీశ్రీఱఉఱషం ఱఅ =వంఖఅఱ +తీవవఅ' వెలువడిన తరుణమిది. నియోగి పోరాట, త్యాగమయ జీవితం, ఇప్పటికీ ఆయన కృషి ప్రాధాన్యం ఏమిటో స్ఫూర్తిదాయకంగా రాధిక తన పుస్తకంలో వివరించారు.

1943లో ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించిన నియోగి 19 ఏళ్ల వయసులో భిలాయి ఉక్కు కర్మాగారంలో కార్మికుడుగా జీవితాన్ని ప్రారంభించారు. ఆధునికత దిశగా భారతదేశ ప్రస్థానాన్ని వేగవంతం చేసిన ఆ సంస్థ ఉద్యోగం నుంచి చాలా త్వరగానే వైదొలిగి ప్రజాహిత క్రియాశీలతలో నియోగి నిమగ్నమయ్యారు. ఒక ఆదివాసీ మహిళను వివాహం చేసుకున్నారు. మైనింగ్ కార్మికులను సంఘటితం చేయడం ప్రారంభించారు. పర్యావరణ సుస్థిరత సంబంధిత విషయాలలో కూడా ఆయన మొదటి నుంచీ శ్రద్ధ చూపుతూ వచ్చారు. వ్యాపార, పారిశ్రామికవర్గాల ప్రయోజనాల పరిపూర్తికి కాకుండా స్థానిక రైతులు, ఆదివాసుల సంక్షమానికి దోహదం చేసేలా అటవీ, జల విధానాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని నియోగి కోరారు.1977లో 'ఛత్తీస్‌గఢ్ మైన్స్ శ్రామిక్ సంఘ్' (సీఎమ్ఎస్ఎస్) వ్యవస్థాపనకు నియోగి తోడ్పడ్డారు. రెండు సంవత్సరాల అనంతరం మరింత విశాల కార్యక్రమం ప్రాతిపదికన 'ఛత్తీస్‌గఢ్ ముక్తి మోర్చా' (సీఎమ్ఎమ్) ఉనికిలోకి రావడంలో ఆయన ప్రత్యేక కృషి చేశారు. కార్మిక సంఘం సీఎమ్ఎస్ఎస్‌తో పాటు సీఎమ్ఎమ్‌లో మహిళా, యువజన, సాంస్కృతిక విభాగాలు కూడా ఉన్నాయి. గని కార్మికుల ఆర్థిక సహకారంతో ఆరోగ్య భద్రతలో ఒక పథ నిర్దేశక ఆస్పత్రిని కూడా సీఎమ్ఎమ్ నిర్వహించింది. నియోగి మరణం నాటి నుంచీ సీఎమ్ఎమ్, సీఎమ్ఎస్ఎస్ రెండూ కూడా కార్మిక హక్కుల సాధన, సామాజిక న్యాయం, పర్యావరణ సుస్థిరతకు కృషి చేస్తున్నాయి. ఆదర్శవాదులై మధ్యతరగతి భారతీయ యువజనులు తమ లాభదాయక వృత్తి జీవితాలకు స్వస్తి చెప్పి, శ్రామిక జనావళి సంక్షమం కోసం నియోగితో చేతులు కలిపి, ఆయన సంస్థల్లో పనిచేశారు. నియోగి బాటలో నడిచిన ప్రముఖులలో వెల్లూరులోని ప్రతిష్ఠాత్మక క్రిస్టియన్ మెడికల్ కాలేజీ పట్టభద్రుడు డాక్టర్ వినాయక్ సేన్, కాన్పూరు ఐఐటీ విద్యాధికురాలు సుధా భరద్వాజ్ తదితరులు ఉన్నారు.

నియోగి సీఎమ్ఎమ్ సంప్రదాయక కార్మిక సంఘాల వలే వేతన పెరుగుదల, సరైన పని పరిస్థితులు, సెలవు దినాలు, పీఎఫ్ సదుపాయాలు మొదలైన అంశాలకే పరిమితం కాకుండా ఒక కొత్త మార్గంలో పయనించింది. కార్మికుల వృత్తి సంబంధ ఆరోగ్య భద్రతకు విశేష కృషి చేసింది. నియోగి మౌలిక చింతకుడు. అయితే నిత్యం పోరాటాలలో నిమగ్నమయి ఉండవలసి రావడంతో అరుదుగా మాత్రమే తన భావాలకు లిఖిత రూపమిచ్చేవారు. 'హమారా పర్యావరణ్' అనే వ్యాసం సుప్రసిద్ధమైనది. వాయు, జల కాలుష్యాలు, నేల క్రమ క్షయం మొదలైనవి మానవ జీవితాలకు, జీవనాధారాలకు చాలా హాని కలిగిస్తున్నాయని, లాభార్జనే లక్ష్యంగా పనిచేస్తున్న పారిశ్రామికవేత్తలే ఆ నష్టాలకు ప్రధాన కారకులని సీఎమ్ఎమ్ డాక్యుమెంట్లలో స్పష్టంగా ఉందని రాధికా కృష్ణన్ తన పుస్తకంలో వివరించారు.

భారతదేశ పరిస్థితులకు సరిపడే ఉత్పత్తి సంబంధిత సాంకేతికతల విషయంలో నియోగి విశేష శ్రద్ధాసక్తులు చూపేవారు. ఐరోపా, అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న భారీ యంత్రాలు సమాజంలో వర్గం, జెండర్ ప్రాతిపదికన అసమానతలు సృష్టిస్తాయని ఆయన తరచూ విమర్శిస్తుండేవారు. యాంత్రీకరణకు ఎక్కువగా నష్టపోతుంది మహిళలేనని సీఎమ్ఎమ్ గుర్తించిందని రాధిక రాశారు. దల్లీ గనులలో పని చేసే కార్మికులలో సగం మంది మహిళలేనని, అయితే పూర్తిగా యాంత్రీకరణ అయిన గనులలో మహిళలను అనిపుణ కార్మికులుగా భావిస్తూ వారి శ్రమను ఉపయోగించుకోవడానికి యజమానులు నిరాకరిస్తున్నారని ఆమె రాశారు. ఇలా మహిళా కార్మికులకు ఉపాధిని నిరాకరించడం వారి ఆర్థిక స్వేచ్ఛ, మహిళా అస్తిత్వ గౌరవంపై దాడి చేయడమేనని సీఎమ్ఎమ్ గట్టిగా అభిప్రాయపడిందని రాధిక వెల్లడించారు. జీవనాధారాలకు భద్రత కల్పించి, కార్మికుల కొనుగోలు సామర్థ్యం పెంపొందించడం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించే ప్రత్యామ్నాయ ఉత్పత్తి కార్యకలాపాల నమూనాను రూపొందించేందుకు నియోగి, ఆయన నాయకత్వంలోని సీఎమ్ఎమ్ కృషి చేశాయని రాధికా కృష్ణన్ పేర్కొన్నారు.నియోగి తన సమకాలీన ఉద్యమం నొకదాని గురించి రాసిన మాటలను కూడా రాధిక ఉటంకించారు: 'చిప్కో ఉద్యమం మమ్ములను ఉత్తేజపరిచింది. అది ఒక విప్లవాత్మక ఉద్యమంగా మేము గుర్తించాము'. ఆమె పుస్తకం చదువుతుంటే నియోగి, చిప్కో ఉద్యమ నేత చండీప్రసాద్ భట్‌ల మధ్య ఉన్న సామ్యాలు నన్ను చకితపరిచాయి. నియోగి హరిత మార్క్సిస్టు. భట్ (ఇంకా మన మధ్య నడయాడుతున్నారు) ఒక వామపక్ష గాంధేయవాది. ఇరువురూ పర్యావరణ స్థిరత్వాన్ని సామాజిక న్యాయంతో అనుసంధానించారు. ఇరువురూ సమాజంలో అట్టడుగు స్థాయి ప్రజల సంక్షమాన్ని కాంక్షించిన మేధావులు. ఆ ఆదర్శాన్ని ఆచరణలోకి తీసుకురావడమే తమ జీవితధ్యేయంగా చేసుకున్న ఉదాత్తులు. సదా శ్రామికులు, రైతుల మధ్య కృషి చేస్తూనే దేశాభ్యున్నతికి, ప్రపంచ శ్రేయస్సుకు విస్తృత దృక్పథన్ని వ్యక్తం చేసినవారు. శంకర్ గుహ నియోగి మూడున్నర దశాబ్దాల క్రితం మైనింగ్ మాఫియా ఘాతుకానికి బలయ్యారు. అయినప్పటికీ ఆయన జీవిత కృషి వర్తమాన భారతదేశానికి చాలా సందర్భోచితంగా ఉన్నది. అది నేటి భారతదేశంతో కనీసం ఐదు ప్రధాన మార్గాలలో శక్తిమంతంగా మాట్లాడుతున్నది. అవి: (అ) అసంఘటిత రంగ కార్మికుల అనిశ్చిత పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రాధాన్యమిచ్చింది (నిర్మాణ రంగంలోను, గిగ్ ఎకానమీలోను లక్షలాది కార్మికుల జీవన పరిస్థితులు ఎంత దుర్భరంగా ఉంటున్నాయో మరి చెప్పనవసరం లేదు); (ఆ) ప్రజాస్వామ్య సుస్థిరతలో స్వతంత్ర పౌరసమాజ సంఘాల పాత్రకు ప్రాధాన్యం. తన హిందూత్వ భావజాలంతో ఏకీభవించని పౌర సమాజ బృందాలను బీజేపీ పలు విధాలా బెదిరింపులు, వేధింపులకు గురి చేస్తున్న ప్రస్తుత తరుణంలో స్వతంత్ర పౌర సమాజ సంఘాల అవసరం మరింతగా ఉంది; (ఇ) అభివృద్ధి సాధనతో పర్యావరణ సుస్థిరతను సమ్మిళితపరచవలసిన ఆవశ్యకత. మన నగరాలలో పెరిగిపోతున్న వాయు కాలుష్యం భూగర్భ జలాలు అంతకంతకూ తరిగిపోతుండడం, నదులు కాలుష్య కాసారాలుగా మారిపోతుండడం, హిమాలయాలు, పశ్చిమ కనుమలు, ఆరావళి పర్వతాలను మౌలిక సదుపాయాల, మైనింగ్ కంపెనీలు విచక్షణారహితంగా దుర్వినియోగం చేస్తున్నాయి. అధికారంలో ఉన్నవారి అండదండలు వాటికి లభిస్తున్నాయి. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా శంకర్ గుహ నియోగి, ఇంకా చండీప్రసాద్ భట్ హెచ్చరికలను విస్మరించడం వల్ల సంభవిస్తున్న ఈ హాని అంతా ఇంతా కాదు; (ఈ) నియోగి జీవిత కృషి మరింత అర్థవంతమైన అంటే తక్కువ దోపిడీదాయక, తక్కువ విధ్వంసక అభివృద్ధి నమూనాను సూచిస్తుంది. ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఉత్తరాఖండ్ లాంటి చిన్న రాష్ట్రాలు అవశ్యం అనుసరించాల్సిన అభివృద్ధి నమూనా అది;

## కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్‌కు సిద్ధమా?: కేంద్రమంత్రి బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

వ్యాపారులతోపాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్లను చేర్చింది నిజం కాదా? అన్నారు. ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా?అని నిలదీశారు. హైదరాబాద్ నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో బండి సంజయ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయి

సింగరేణి సంస్థను కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ కుటుంబమే దోచుకుంటే...కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారన్నారని విమర్శించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే... బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని ఉప ముఖ్యమంత్రి భట్టి చెబుతున్నారని...సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

2014 నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని తెలిపారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే... గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని.. ఆ సంస్థలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీని ఇన్నాళ్లు నడిపించారని పేర్కొన్నారు. రూ.42వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుని సింగరేణిని అప్పుల పాల్జేసిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు.. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మంతా దారి మళ్లించడం పరిపాటైందన్నారు. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలేనని...మా భాగోతం మీరు బయటపెడితే... మీ భాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## బెంగాల్‌లో 'సర్'..ఎందుకంత హడావుడి: ప్రశ్నించిన అమర్త్యసేన్

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై నోబెల్ గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ ఆందోళన వ్యక్తంచేశారు. కొన్నినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియను హడావుడిగా నిర్వహించడం సరికాదన్నారు. ఈ మేరకు ఆయన జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు.

"ఇలాంటి ప్రక్రియలు చాలా జాగ్రత్తగా, తగిన సమయం తీసుకొని నిర్వహించాలి. అయితే బెంగాల్ విషయంలో అలా జరగడం లేదని భావిస్తున్నాను. కొన్నిసార్లు ఎన్నికల సంఘం అధికారులకే తగిన సమయం లేదనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో జన్మించిన చాలామంది భారత పౌరుల వలే నాక్కూడా జన్మ ధ్రువీకరణ పత్రం లేదు. ఓటర్‌గా నా అర్హతను నిరూపించుకోవడానికి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి వచ్చింది. నా సమస్య తీరింది. అయితే అందరూ ఇంతవేగంగా స్పందించలేకపోతే.. వారి సంగతి ఏంటి..? నా సొంత నియోజకవర్గం శాంతి నికేతన్‌లో నాకున్న ఓటు హక్కు గురించి అధికారులు ప్రశ్నించారు. ఇతర వివరాలు అడిగారు. ఇవన్నీ ఇప్పటికే రికార్డుల్లో భద్రపరిచి ఉన్నాయికదా..?" అని ప్రశ్నించారు.

ఇదిలాఉంటే.. సర్ విచారణకు హాజరుకావాలని అమర్త్యసేన్ కు ఈసీ నోటీసులు ఇవ్వడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. "ఆయన ఒక నోబెల్ గ్రహీత. దేశం గర్వించదగ్గ ఆయనను విచారణకు ఎలా పిలుస్తారు?" అని తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఈ సర్‌ను కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కాగా.. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి. గతేడాది తొలిదశ బిహార్‌లో పూర్తయింది. ఆ తర్వాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. బెంగాల్‌లోనూ సర్ ముసాయిదా జాబితా విడుదలయింది.

## సింగరేణిపై దుష్ప్రచారం...కట్టుకథలు

హైదరాబాద్, జనవరి 24: సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు.

## అమరావతిని ఆపలేరు.. ప్రపంచం మెచ్చేలా అభివృద్ధి చేస్తాం:



నగరి: 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రం అతలాకుతులమైందని, మాట్లాడాలన్నా.. నవ్వాలన్నా భయపడే పరిస్థితి వచ్చిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. దేశంలోకి వచ్చిన ఎఫ్‌డీఐల్లో 25 శాతం ఏపీకి వచ్చాయంటే.. సుపరిపాలనకు నిదర్శనమని చెప్పారు. ఎన్ని కుయుక్తులు పన్నినా.. అమరావతిని అడ్డుకోలేరని చంద్రబాబు స్పష్టం చేశారు."ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉంటుంది. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాలను ప్రగతిపథంలో నడిపిస్తాం. ఎవరెన్ని కుయుక్తులు చేసినా.. అమరావతి అభివృద్ధిని అడ్డుకోలేరు" అని సీఎం అన్నారు.

సమర్థ నాయకత్వం ఉంటేనే..

"గత ఐదేళ్లు రాష్ట్రంలో అంతా అరాచకమే. నాలాంటి వాళ్లనే జైల్లో పెట్టారు. సామాన్యులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ప్రజలు ఆశీర్వదించి.. 94 శాతం మంది అభ్యర్థులను గెలిపించారు. సమర్థ నాయకత్వం ఉంటే ప్రజల జీవితాల్లో పెనుమార్పులు వస్తాయి. చెడు చేసినవారిని గుర్తుపెట్టుకుని.. మంచి చేస్తున్నవారిని ప్రోత్సహించాలి. ఎన్నికలకు ముందు కరెంట్ ఛార్జీలు పెంచనని చెప్పా. హామీకి కట్టుబడి ఉన్నా. కరెంటు కొనుగోలు ఖర్చులు తగ్గించుకుంటున్నాం. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి చూపించింది. చెడు ఆలోచనలు పెట్టుకుని నేరస్థులు రాజకీయాలు చేసి రాష్ట్రానికి భవిష్యత్ లేకుండా చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం ఇ–ఆటోలు, ట్రై సైకిళ్లు ఇచ్చాం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను పట్టణ ప్రాంతాల్లో వదిలేసి వెళ్లిపోయింది. దీంతో భూగర్భజలాలు, వాయు కాలుష్యం పెరిగిపోయింది. ఇప్పుడు ఆ వ్యర్థాలన్నీ తొలగించి మళ్లీ శుభ్రమైన పరిస్థితులు తీసుకువస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

## స్వచ్ఛాంధ్ర మన జీవన విధానం కావాలి: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది . మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎఫ్ ప్లస్ దిశగా వెళ్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

గత ఐదేళ్లూ దోపిడీనే..

గత ఐదేళ్లలో శాండ్, మైన్, వైన్.. అన్నింట్లోనూ దోపిడీనే సాగిందని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆఖరికి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదంలో నెయ్యి కూడా కల్తీనేనని అన్నారు. తానేదో క్రెడిట్ చోరీ చేస్తున్నానని జగన్ విమర్శిస్తున్నారని, పద్ధతిలేని రాజకీయాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసిన వారు కూడా నీతులు మాట్లాడతారా? అని ప్రశ్నించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఎయిరిండియాకు రూ.1,100కోట్ల బీమా సొమ్ము..!

మొదటి పేజీ తరువాయి

అహ్మదాబాద్‌లో గతేడాది చోటుచేసుకున్న దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటన లో విమానయాన సంస్థ ఎయిరిండియాకు పలు బీమా కంపెనీలు, రీఇన్సూరర్ల నుంచి పరిహారం అందింది. ఎయిర్‌లైన్‌కు రూ.1,100 కోట్లకు పైగా చెల్లించినట్లు ఇన్సూరెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది.

గతేడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. అది ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడింది. ఈ ఘటనలో విమానం తునాతునకలైంది. అది పూర్తిగా ధ్వంసం కావడంతో బీమా కంపెనీలు, రీఇన్సూరర్లు 125 మిలియన్ డాలర్లు (రూ.1,100 కోట్లకుపైగా) బీమా మొత్తాన్ని చెల్లించాయి. అలాగే ప్రమాదంలో మరణించిన మృతుల బంధువులకు 25 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించే ప్రక్రియ మొదలైనట్లు ఆ సంస్థలు పేర్కొన్నాయి. అయితే ఆ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని, ఆ మొత్తం పెరిగే అవకాశం ఉందని వెల్లడించాయి.

దేశవ్యాప్తంగా 717 స్లాట్‌లు ఖాళీ చేసిన ఇండిగో

కాగా.. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకే ఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. విమానం హాస్టల్‌పై పడటంతో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. వీరి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేలా టాటా గ్రూప్ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం కోసం ఆ ట్రస్ట్ నిధులను వినియోగిస్తున్నారు.

## సీపీ సజ్జనార్ నోటీసులకు సమాధానం ఇస్తా: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నగర పోలీస్ కమిషన్ సజ్జనార్ ఇచ్చిన నోటీసులకు సమాధానంగా తన వద్ద ఉన్న సమాచారంతో జవాబు ఇస్తానని, ఆ తరువాత ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చని భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సజ్జనార్ నోటీసుల నేపథ్యంలో ఎక్స్ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాను వ్యక్తిగత దూషణలు చేయనని, చిల్లర భాష వాడనని, వాస్తవాలు దాచనని, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం ఆపబోనని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్, హరీశ్ రావుకు సంబంధం లేకున్నా నోటీసులు ఇచ్చి సిట్ గంటల తరబడి దర్యాప్తు పేరిట వేధిస్తున్న ప్రహసనాన్ని ఖండించిన 12 గంటల్లోనే పోలీసులు ఇంటికి వచ్చిన తనకు నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల్లో ఆధారాలతో సహా సమాధానం ఇవ్వకపోతే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధం కావాలని హెచ్చరించారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తడం తన హక్కని.. వార్నింగ్‌లకు భయపడబోనని పేర్కొన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ మీద ఏపీలో నమోదైన కేసులపై మరో సిట్ వేయాలని తాను డిమాండ్ చేసినట్లు నోటీసులో ఉందని, అది వాస్తవ విరుద్ధమని తోసిపుచ్చారు. పోలీస్ అధికారులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాజకీయ క్రీడలో పావులుగా మారవద్దని సలహా ఇచ్చినట్లు తెలిపారు. నాటి డీజీపీ, హోంసెక్రెటరీ, సీఎస్ లాంటి అధికారులందరినీ విడిచిపెట్టి సిట్ అధికారులు కేవలం విశ్రాంత ఐపీఎస్ ప్రభాకర్ రావు, ఆయన కుటుంబాన్ని, ఆయనతో పనిచేసిన కానిస్టేబుళ్లు, బంధువులను వేధించడం అన్యాయమని చెప్పినట్లు వివరించారు. తాను సజ్జనార్ సహా ఏ అధికారి, ఏ రాజకీయ నాయకుడి వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదని... ఆ సంస్కృతి తనకు లేదని తెలిపారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 25, 2026

# సీసీ షరాఫ్ ఆస్పత్రిపై ఆరోపణలు చేయడం సరికాదు :

- 50 ఏళ్లుగా పేద మధ్యతరగతి రోగులకు సేవలు
- బంగారం చోరీ ఘటనపై ఖండించిన ఆస్పత్రి యాజమాన్యం



**భారతీయ వెలుగు,హైదరాబాద్ జనవరి 24:**
కాచిగూడ సీసీ షరాఫ్ (టస్ట్) ఆస్పత్రి ఎలాంటి లాభపేక్ష లేకుండా గత 50 ఏండ్లుగా పేద, మధ్య తరగతి రోగులకు అది తక్కువ ధరల్లో సేవలందిస్తూ మన్నలను పొందుతుందని ఆ ఆస్పత్రి జీఎం పీఎస్ ఎన్ మూర్తి అన్నారు. ఇటీవల హాస్పత్రి లో బంగారం చోరీ ఘటనపై ఖండిస్తూ ఆస్పత్రి యాజమాన్యం విలే కరుల సమావేశం నిర్వహించారు. ఆస్ప త్రి జీఎం (మెడికల్) సోమారెడ్డి, జీఎం (ఫైనాన్స్) శేషాద్రితో పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రోగుల సౌకర్యర్థం కోసం సౌత్ ఇండియాలోనే సీసీషరాఫ్ (టస్ట్) ఆస్పత్రి ద్వారా రోగులకు మెరుగైన సేవ లు అందిస్తూ, వారి ఆరోగ్యలను కాపాడు తూ ముందుకు వెలుతున్నట్లు వారు పేర్కొన్నారు. అలాంటి ఆసుపత్రిపై కొంత మంది ఉద్దేశ పూర్వకంగా ఆస్పత్రిపై పనికట్టుకుని బురద జల్లుతున్నారని వారు ఆరోపించారు.

# పతి పాఠశాల పరిశుభ్రతే ప్రాథమికం



భారతీయ వెలుగు జనవరి 24

--ప్రొద్దుటూరు గ్రామ వార్డు సభ్యులు
ప్రొద్దుటూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిసరాల ప్రాంతాన్ని ఆ గ్రామ వార్డుసభ్యులు ఏనుగు నరేందర్, నట్టల అనితరమేష్,కవేలి తిరుపతి రెడ్డి, ఎంకెపల్లి మాధవ్ గార్లు కలిసి పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు పరిశుభ్రంగా ఉంచేందుకు పాఠశాల చుట్టూ ఉన్న కలిత్తిరి మొక్కలను, పడుపాడిన ఇల్లును, చెత్త తదితరలను తొలగించారు. వారు మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. మనం ఏం చేసిన దానికోసమే కావున విద్యార్థుల ఆరోగ్యం, వారి శ్రేయస్సు కోసం ఇంకా మేం ఏం చేయడానికైనా సిద్ధం అన్నారు.అలాగే గ్రామ అభివృద్ధికై కృషి చేస్తామన్నారు.

# జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
"జాగో భాగ్యనగర్, చలో బాలాపూర్" అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నిజాంబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి భూమండల జీవన్ మోహిత్ తో కలిసి జెండా ఊపి బాలాపూర్ కు బయలుదేరిన బస్సులను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, దేశ భద్రత, రాష్ట్ర శాంతి, హిందూ ధర్మ రక్షణకు ముప్పుగా మారుతున్న అక్రమ చొరబాట్లపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భాగ్యనగరాన్ని అసాంఘిక శక్తుల నుండి రక్షించుకోవాలంటే ఇలాంటి ఉద్యమాలు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.
బంగ్లాదేశ్?కు చెందిన రోహింగ్యా చొరబాటుదారులను దేశం నుంచి పూర్తిగా తిరిగి పంపే వరకు నిరంతరంగా పోరాడి భాగ్యనగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా బస్సులో ప్రయాణిస్తూ బాలాపూర్ లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభకు బయలుదేరారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తూము శైలేష్ కుమార్, చంద్రశేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పూర్తిచేయండి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:24,**
జిల్లా యందలి అన్ని గ్రామాల్లో ఇప్పటికే మంజూరై వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఎంపిడిఓ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వార సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, అంగన్ వాడి బిల్డింగ్స్ గ్రామా సంఘం భవనాలు, మండల సమాఖ్య భవనాలు, గోడౌన్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, వర్క్ షేడ్స్ నిర్మాణ పనులు ఏవైతే గతంలో ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తిచేసి ఎఫ్టిఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. పనులు మంజురైనిర్మాణ పనులను ప్రతి రోజు టార్గెట్ పెట్టుకొని నాణ్యత తో పూర్తిచేసి పురోగతి లోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సంఘం స్థాయిలో స్వయం సహాయక సంఘాల ద్వార వసూలైన డబ్బులను దుర్వినియోగానికి పాల్పడిన గ్రామ సంఘము సహాయకులు, గ్రామ సంఘం పాలకవర్గం సిబ్బందిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, అడిషనల్ డిఆర్డిఓ నర్సిములు, ఎంపిడిఓలు, ఎఇ లు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలికల దినోత్సవం రోజు విద్యార్థినీలకు న్యాయ అవగాహన

- జూనియర్ సివిల్ జడ్జి శాంతి లత





**భారతీయ వెలుగు: వికారాబాద్,జిల్లా ప్రతినిధి, జనవరి:24,**
బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవల సంస్థ వికారాబాద్ ఆధ్వర్యంలో కొత్తగడి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాంతి లత, జూనియర్ సివిల్ జడ్జి, ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆమె తన ప్రసంగంలో బాలికల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, మహిళలు, బాలికలకు ఉన్న న్యాయ హక్కులు, చట్టపరమైన రక్షణ అంశాలను స్పష్టంగా వివరించారు. బాలికలు విద్యలో ముందుండాలని, తమ హక్కులపై అవగాహన కలిగి ధైర్యంగా జీవించాలని ఆమె సూచించారు. టి. వెంకటేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, డీఎల్?ఎస్?ఏ యొక్క లక్ష్యాలు, విధులు, ఉచిత న్యాయ సహాయం అందించే విధానం గురించి వివరించారు. మహిళలు, పిల్లలు, బలహీన వర్గాల వారికి న్యాయ సేవలు ఎలా అందుబాటులో ఉంటాయో ఆయన తెలియజేశారు. ఎం. శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, సీనియర్ సిటిజన్స్ చట్టంపై మాట్లాడి, వృద్ధుల హక్కులు, సంరక్షణ చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి శ్రీమతి సాయి లత, ప్రిన్సిపల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల, కొత్తగడి, అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఆమె పిల్లల విద్య ప్రాముఖ్యతను, ముఖ్యంగా బాలికల విద్య సమాజ అభివృద్ధికి ఎంత కీలకమో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఎవఎష్ట్రఅశీశ్రీశీస్త్రఱవం ప్రసంగాలను శ్రద్ధగా విని, న్యాయ ూఞ్ఱఅజఱఎ ఆసక్తి చూపించారు.

# జన్మభూమి కాలనీ సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి...
# కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జన్మభూమి కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన్మభూమి కాలనీలో కొంతమేర డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీ లో కొన్ని చోట్ల విద్యుత్ స్తంబాలు కావాలని కాలనీ వాసులు కార్పొరేటర్ కి తెలియచేయగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే కరెంటు పోల్స్ అమర్చి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, బోయకిషన్, గోపాల్, పోశెట్టిగౌడ్, రెహ్మాన్, గోపి, గురుమూర్తి, కుమార్, తిరుపతి, మల్లేష్, నాగేష్, షేక్ షా వలి, గౌస్, నరసింహ రాజు, పెంటయ్య, బాలకృష్ణ, శేఖర్, ఆంజనేయులు, చందు, లాలు, గౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, రవీందర్, ఖలీమ్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యు బి డి నాగరాణి, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి...

» కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...



**భారతీయ తెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధ్యక్షతన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం మూసాపేటలోని పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్ లో శనివారం జరిగింది. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను ,దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలను నాయకులను కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పూర్తిస్థానాలు గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై వారి నుండి సలహాలు సూచనలు సేకరించారు. బూత్ లెవెల్ కమిటీలను నియమించేందుకు త్వరలో డివిజన్ స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా బండి రమేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేలా చర్యలు తీసుకోవడం, అర్హులైన లబ్ధిదారులందరికీ వాటి ఫలాలు అందేలా చూడటం కార్యకర్తల బాధ్యత అని రమేష్ ప్రకటించారు. ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని ప్రత్యర్ధి పార్టీల వ్యూహాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ , మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్ ,సేవ్ దళ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవం...

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ ప్రసన్న ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై సంస్థను అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ముందుగా వడ్డేపల్లి రాజేశ్వరరావు సంస్థ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, స్థానిక ప్రజాలు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా వివాహ సమాచార సేవలు (మ్యారేజ్ బ్యూరో), రియల్ ఎస్టేట్, బ్యాంక్ లోన్స్ వంటి ముఖ్యమైన సేవలను ఒకే చోట అందించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా నేటి కాలంలో ప్రజలకు నమ్మకమైన మార్గదర్శకత్వం అవసరమని, అటువంటి అవసరాన్ని శ్రీ లక్ష్మీ ప్రసన్న ఎంటర్ప్రైజెస్ తీర్చగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.
సంస్థ సేవల ద్వారా అనేక కుటుంబాలకు ఉపయోగకరమైన పరిష్కారాలు లభిస్తాయని, యువతకు ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. వ్యాపార రంగంలో సేవాభావంతో ముందుకు సాగే సంస్థలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు.
ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావుని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం సత్సంగం, పరస్పర అభిప్రాయాల మార్పిడితో ఉత్సాహభరితంగా కొనసాగింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ముదిరాజ్



**భారతీయ వెలుగు, హైదరాబాద్,జనవరి 24:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ప్రవీణ్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు ప్రభుత్వం వెళ్ళితే యుద్ధమే జరుగుతుందని ఆయన హెచ్చరించారు. శనివారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకురాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. త్వరలోనే బీసీ రిజర్వేషన్ల అమలుపై చర్చించి భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన ఉద్యమ కార్యాచరణ నిర్ణయం తీసుకుంటామని ఆయన ప్రకటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం అప్పట్లో ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మాట మార్చి మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు చేయడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామని ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు మాట మార్చుతున్నాయని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లు సాధించే వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేతలు అభిలాష్ గౌడ్, సాయి ప్రసాద్, కె.ఉమేష్ యాదవ్, డి.శివ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో చిరస్థాయి ముద్ర వేసిన రాణి కుముదిని దేవి...

» మొదటి మహిళా మేయర్ రాణి కుముదిని దేవి దేవిజయంతి సందర్భంగా రాందేవరావ్ ఆసుపత్రిలో ఘనంగా వైద్య, విద్యా సేవా కార్యక్రమాలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్? కు తొలి మహిళా మేయర్? గా సేవలందించిన విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్థ రాజకీయవేత్త రాణి కుముదిని దేవి జయంతిని పురస్కరించుకొని శివనంద రిహాబిలిటేషన్ హోమ్, రాందేవ్ రావు హాస్పిటల్, కుముదిని దేవి స్కూల్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్?లలో శుక్రవారం వివిధ స్మారక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాందేవ్ రావు హాస్పిటల్? లో రాణి కుముదిని దేవి చిత్రపటానికి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. కమలాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఆమె చేసిన సేవలను స్మరించుకొని కొనియాడారు. అనంతరం శివనంద రిహాబిలిటేషన్ హోమ్?లో లోని ఆమె విగ్రహాన్ని రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి హోమ్ సి ఏ ఓ డా. అనంత్ రెడ్డి లు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా సమాజంలో వెలివేయబడిన కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆశాకిరణంగా నిలిచిన ఆమె, వారికి ఆశ్రయం కల్పించేందుకు శివనంద రిహాబిలిటేషన్ హోమ్ స్థాపించి, అపర ధన్వంతరిగా సేవలందించారని కొనియాడారు. అలాగే తక్కువ ఖర్చుతో వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో రాందేవ్ రావు హాస్పిటల్ ను స్థాపించారని పేర్కొన్నారు. వడ్డేపల్లి సంస్థానానికి చెందిన ఆడపడుచు, వనపర్తి సంస్థానానికి కోడలైన ఆమె జీవితం సేవా తపనకు ప్రతీకగా నిలిచిందన్నారు.

**జయంతి సందర్భంగా ఉచిత ఫిజియో రిహాబ్ సెంటర్ ప్రారంభం**

జస్టిస్ జగన్నాద్ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరిట ఏర్పాటు చేసిన ఉచిత శివనంద ఫిజియో రిహాబ్ సెంటర్ ను ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు. నర్సింగ్ విద్యార్థులకు లాంప్ లైటింగ్ రాణి కుముదిని దేవి స్కూల్ ఉ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో కొత్తగా చేరిన బిఎస్సి, జిఎన్ఎం విద్యార్థులకు లాంప్ లైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞను మేరీ డేవిడ్, కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థుల చేత చేయించారు.
ఈ కార్యక్రమాల్లో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్, సీఈఓ డా. యోబు, హాస్పిటల్, కాలేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బిజెపి నేత కంచి మహేందర్ స్కూల్ బ్యాగుల పంపిణీ



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్?లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా తీసుకొని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్లు కంచి మహేందర్ తెలియజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ముదావహమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బల్లేష్, మోర అశోక్, ప్రమోద్, సురేష్, బేతి రమేష్, రాధేశ్యామ్, చిన్న, నాగరాజ్, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవి షష్ఠి వింశతి తమ 26వ వార్షిక మహోత్సవము



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
గాజులరామావరం, మహాదేవపురంలోని శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవి 26 వ వార్షిక మహోత్సవము ఘనంగా నిర్వహించారు. సందర్భంగా యోగాచార్య జగన్ గురూజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి దేవి ఆశిస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, గొట్టిముక్కల జశ్వంత రావు, మోలుగు బీంరావ్, మేకల సుదర్శన్, నళిని కాంత్, శివ చౌదరి, పిడికిటి గోపాల్ చౌదరి, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ కౌన్సిలర్ గా బుచ్చయ్య యాదవ్ను ఘన విజయంతో గెలిపించాలి



– వెల్దుర్తి గ్రామపంచాయతీ మూడవ వార్డు మాజీసభ్యులు హనుమాద్రి శ్రీధర్ గౌడ్





**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 24**
మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గా బుచ్చయ్య యాదవును భారతీయ జనతా పార్టీ నుండి మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలబడుతున్నారని వెల్దుర్తి గ్రామపంచాయతీ మూడవ వార్డు మాజీ సభ్యులు హనుమద్రి శ్రీధర్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపునుండి కౌన్సిలర్గా నిలబడుతున్నారని వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే ప్రయత్నం బిజెపి నాయకులకు కార్యకర్తలకు బాధ్యత ఉన్నదని వారు గతంలో మాజీ కౌన్సిలర్ గా కూడా పనిచేశారని రాజకీయం అంటే ఎంతో అనుభవం ఉన్న ఆయన ఎంతో మంచి మనస్తత్వం ఉన్న వ్యక్తి అని ఆయనను మరోసారి ఆయనను గెలిపిస్తే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వారు ఎంతో కృషి చేస్తారని కేంద్ర ప్రభుత్వంలో బిజెపి పరిపాలన ఎంతో విజయవంతంగా పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం అని మోడీ ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను చూసే మూడవసారి ప్రధానమంత్రిగా మళ్లీ పదవి బాధ్యతలుచేపట్టటానికిఆయన ఎన్నో అభివృద్ధి పనులను చేయడం వల్లనేనని భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో ప్రథమ స్థానంలో నిలబెట్టే విధంగానే కేంద్ర ప్రభుత్వం పరిపాలనను చేస్తున్నారని గత 60 సంవత్సరాల నుండి రామమందిర నిర్మాణం కోసం ఎంతోమంది నాయకులు పరిపాలనను చేసినటువంటి సందర్భాలలో రామ మందిర నిర్మాణాన్ని పట్టించుకోక పోతే కేవలం బిజెపి పరిపాలనని రామ మందిర నిర్మాణాన్ని చేపట్టి నిర్మించినఘనత భారతీయ జనతా పార్టీకి దక్కిందని కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలన ఉన్నంతవరకు భారతీయ జనతా పార్టీ నుండి నిలబడిన గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల నుండి ఎంపీ వరకు భారతీయ జనతా పార్టీ నాయకులు గెలిచిన వారికి భారతీయ జనతా పార్టీ వారు అభివృద్ధి చేసే విధంగానే అందరికీ సహకరిస్తారని ప్రస్తుతం రాష్ట్రంలో పురపాలక సంఘ ఎన్నికల సమయం ఆసన్నమైనది ఎన్నికల నామినేషన్ వేసే రోజు నర్సాపూర్ నియోజకవర్గానికి భారతీయ జనతా పార్టీ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారు వ్యక్తునటువంటి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు

# టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షుడిగా మడపతి ప్రవీణ్ కుమార్





**భారతీయ వెలుగు జనవరి 24**
గాంధీ భవన్లో తెలంగాణ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు లేబర్ సెల్ ఇంచార్జ్ జగదీశ్వర్రావు ,తెలంగాణ లేబర్ సెల్ అధ్యక్షుడు రాంభాగ్ ప్రకాష్ గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ నల్లా సంజీవగారు,స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాయిరాం మరియు రంగారెడ్డి జిల్లా మహిళా అద్యక్షురాలు జ్యోతీ భీమ్ భరత్ గారి చేతుల మీదుగా మడపతి ప్రవీణ్ కుమార్ గారికి రంగారెడ్డి జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షుడుగా నియమించడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డందుకుగాను మున్సిపల్ ఎలక్షన్ లో భీ-ఫాం కూడా ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అదిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రవీణ్ కుమార్.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లలో నిర్లక్ష్యం సహించరాదు -- కమిషనర్ మహమ్మద్ అయాజ్ హెచ్చరిక

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :**
మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రదేశాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. జాతర ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటుచేసుకోరాదని స్పష్టం చేస్తూ అధికారులకు ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, జాతరకు సంబంధించిన అన్ని పనులు రెండు రోజులలో పూర్తిస్థాయిలో ముగియాల్సిందేనని స్పష్టంగా ఆదేశించారు. ఇప్పటికే జాతర ప్రాంగణంలో



జేసీబీ, బ్లేడ్ వాహనాల సహాయంతో ఏపుగా పెరిగిన అనవసర మొక్కలను తొలగించామని తెలిపారు. మిగిలిన పనుల్లో కూడా వేగం పెంచి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.
భక్తుల భద్రత, పరిశుభ్రత, సౌకర్యాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రతి విభాగం బాధ్యతగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లలో లోపాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.
సమ్మక్క సారలమ్మ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో, సక్రమ నిర్వహణతో నిర్వహించేందుకు మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని కమిషనర్ తెలిపారు.
ఈ పరిశీలన కార్యక్రమంలో ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం తదితర అధికారులు పాల్గొన్నారు.

# సైబరబాద్ సిపి రమేష్ రెడ్డికి అభినందనలు తెలిపిన అంబాల మహేష్ గౌడు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హాజరైన సైబరాబాద్ కమిషనర్ రమేష్ రెడ్డిని బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సిపిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.



# గోపాల మిత్రల వేతనాలు పెంచాలి

## గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం రాజు

**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 24:**
గోపాల మిత్రల వేతనాలు పెంచి ఆదుకోవాలని గోపాల మిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లంముళ్ళ శంబులింగం, ప్రధానకార్యదర్శి మల్లేష్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అసోసియేషన్ కి నూతనంగా ఎన్నికైన ప్రతినిధి బృందం మంత్రులు వాకిటి శ్రీహరి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి ఐఎఎస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గోపాల మిత్రుల సమస్యలను పరిష్కరించి తమ బతుకుల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీరాములు, వెంకన్న నాయక్, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్లోని హోల్సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, భవనం ఇరుకైన సందులో ఉండటం , చుట్టూ సెట్బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. గంటల తరబడి శ్రమించిన అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ప్రాథమికంగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం భారీగానే ఉన్నప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని ఇరుకైన ప్రాంతాల్లో అగ్నిమాపక నిబంధనలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలు




**భారతీయ వెలుగు జనవరి 24**
నారాయణ ఉన్నత పాఠశాల శంకరపల్లి లో ఈ కిడ్స్ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు రాజ్యాంగం యొక్క విశాయాలను గురించి తెలియజేశారు వేదిక పైన విద్యార్థులు నాట్య నృత్య ప్రదర్శనలు కనుల కన్నుల విందుగా అనిపించాయి నాటి స్వతంత్ర సమరయోధులను రాజ్యాంగ నిర్మాతలను వేదికపైన ప్రదర్శించారు ఇట్టి కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి డీజీఎం వల్లి కుమార్ ఆర్ఎన్డిస్ స్వాతి , సంగీత కోఆర్డినేటర్స్ కనకరాజు, అనూష , ఆఫ్రిన్ ప్రధానోపాధ్యాయురాలు దివ్య డీన్స్ శ్రీకాంత్, కార్తీక్ ఉప ప్రధానోపాధ్యాయురాలు సనోవర్ , భాగ్యలక్ష్మి ఏవో రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు

# నేడు డయల్ యువర్ డీఎం



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 24**
ఆర్టీసీ బస్సు సర్వీసులకు సంబంధించిన సమస్యలపై ప్రయాణికులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి నేడు (ఆదివారం) ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంగల్, హన్మకొండ, హసన్ పర్తి, కమలాపూర్, వరంగల్, కాజీపేట ప్రజలు 8977781103 నంబర్ కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

# హృతిక్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 24**
చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి తోకల హృతిక్ రెడ్డి ఇటీవల జర్మనీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందారు. శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు నేడు మల్కాపూర్ గ్రామానికి చేరుకొని హృతిక్ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హృతిక్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యువ వయసులోనే హృతిక్ రెడ్డి మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఈ ఘటనను తలుచుకుంటే హృదయం కలిచివేస్తోందని అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఈ ఘటన తీరని లోటుగా మారిందని పేర్కొన్న ఎంపీ, హృతిక్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచ్ లావణ్య మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మాజీ కార్పొరేటర్ మాధవి, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాల మిత్రల వేతనాలు పెంచాలి

» గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం రాజు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి జనవరి 24**
గోపాల మిత్రల వేతనాలు పెంచి ఆదుకోవాలని గోపాల మిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లంముళ్ళ శంబులింగం, ప్రధానకార్యదర్శి మల్లేష్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అసోసియేషన్ కి నూతనంగా ఎన్నికైన ప్రతినిధి బృందం మంత్రులు వాకిటి శ్రీహరి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పోన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి ఐఎఎస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గోపాల మిత్రుల సమస్యలను పరిష్కరించి తమ బతుకుల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీరాములు, వెంకన్న నాయక్, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై కెటిఆర్ అనుచిత భాష మతితప్పి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత

– మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామన్న పొంగులేటి

**భారతీయ వెలుగు హైదరాబాద్,జనవరి24**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి మీడియా సమవేశంలో విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రిఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండుసార్లు కేటీఆర్ రిఫరెండం అన్నారు. మళ్లీ ఇప్పుడు రిఫరెండం అంటున్నారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుంది. ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు జిల్లాలను ఏర్పాటు చేసి ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్దతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తామన్నారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్ష పార్టీ పని అన్నట్లుగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. మా రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందని మాట్లాడుతున్నారు. వారి పాలనలో అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వారి వ్యవహార శైలిఉంది. అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. ఒక్కో అవినీతి బయటకు వస్తోందని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా భూములు కబ్జా చేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము కాజేసిన వారిని వదిలేది లేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు భూములు కాజేశారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. అనేక అవినీతి, అక్రమాలు జరిగినట్టు నివేదికలో స్పష్టమైందని మంత్రి
అననారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 35 వేల లావాదేవీలు జరిగాయి. 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించాం. 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు. ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా నిర్వహిస్తాం అని మంత్రి పొంగులేటి తెలిపారు.

# గొలుసు చోరీ చేస్తుండగా ప్రతిఘటించిన మహిళ

**భారతీయ వెలుగు ఒంగోలు,జనవరి24**
ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో పట్టపగలు గొలుసు దొంగ రెచ్చిపోయాడు. చోరీకి యత్నించగా..ప్రతిఘటించిన మహిళపై కత్తితో దాడికి యత్నించాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఒంగోలులోని మంగమూరి రోడ్డులో కిరాణా దుకాణంలో సరకులు కొనుగోలు చేస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు తెంచుకుని పరారయ్యేందుకు ఓ దొంగ యత్నించాడు. ఆ దొంగను.. మహిళల ప్రతిఘటించడంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. అనంతరం పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి అదుపులోకి తీసుకున్నారు. గంజాయి మత్తులో నిందితుడు విచిత్రంగా ప్రవర్తించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

# భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య








**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 24**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ కూడలిలో 6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ళు అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాలులో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీతో పాటు వడ్డీలేని రుణాలు, చేనేత రుణాలు మాఫీ ఉత్తర్వులను అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. భూపాలపల్లికి కొత్త రైల్వే లైన్, నూతన రహదారులు, విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లాలోని చారిత్రక నాపాక ఆలయం, కోటగుళ్ల (ఘన్‌పూర్) దేవాలయాలను ప్రసాద్ స్కీం లో చేర్చి అభివృద్ధి చేసేందుకు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డు డీపీఆర్ దశలో ఉందని తెలిపారు. అలాగే భూపాలపల్లిలో చిల్లీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల పాటు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. భూపాలపల్లిలో 50 కోట్లతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే 110 మంది నేతన్నలకు రుణమాఫీ చేశామని వెల్లడించారు.రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 130 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, అలాగే రాబోయే మున్సిపాలిటీలో కూడా ప్రతి వార్డును గెలిపించుకోవాలనే లక్ష్యంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే మరో రూ. 50 కోట్లు తీసుకువస్తారని తెలిపారు.
ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , ఎస్పీ సంకీర్త్, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, చిట్యాల.మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీదేవి, ఆర్డీవో హరికృష్ణ, డీఆర్‌డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు- అన్నదాతే దేశానికి వెన్నెముక

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 24**
రైతు లేనిదే రాజ్యం లేదని, అన్నదాతే దేశానికి వెన్నెముక అని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం, మొగుళ్లపల్లి మండలం పాత విస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. రైతులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందన్నారు. ఈ రాష్ట్రంలో రైతులకు ఉపయోగపడే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టి



రైతుల పక్షపాతిగా నిలిచారన్నారు. పాత కాలంలో వడ్లు నిలువ చేసుకోవడానికి ఎవరికి వారు ఇంట్లోనే గుమ్మిలను ఏర్పాటు చూసుకునే వారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేదన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు అధికంగా సాగు అవుతున్నప్పటికీ, అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ పేర్కొన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం గోడౌన్లను నిర్మిస్తుందని అందులో భాగంగనే శనివారం శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల



నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, డీఆర్‌డీఓ బాలకృష్ణ, డిఎఓ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎంఆర్ఓ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

» తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ముదిరాజ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో,జనవరి 24**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ప్రవీణ్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు ప్రభుత్వం వెళ్ళితే యుద్ధమే జరుగుతుందని ఆయన హెచ్చరించారు. శనివారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ



సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకురాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. త్వరలోనే బీసీ రిజర్వేషన్ల అమలుపై చర్చించి భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన ఉద్యమ కార్యాచరణ నిర్ణయం తీసుకుంటామని ఆయన ప్రకటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం అప్పట్లో ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మాట మార్చి మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు చేయడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామని ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు మాట మార్చుతున్నాయని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లు సాధించే వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేతలు అభిలాష్ గౌడ్, సాయి ప్రసాద్, కె.ఉమేష్ యాదవ్, డి.శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు జన్మదిన వేడుకలు

» అన్నదానలు, ప్రత్యేక పూజలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వి ఆర్ సి యూత్ సభ్యులు

**భారతీయ వెలుగు వరంగల్, జనవరి 24**
బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు పురస్కరించుకొని వరంగల్ తూర్పు పోచమ్మమైదాన్ జంక్షన్ లో వి ఆర్ సి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, భారీ కేక్ కట్ చేసి సుమారు 300 మందికి పండ్లు మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్, వి ఆర్ సి యూత్ సభ్యులు ఏరుకొండ వినయ్, ఎండి షారుక్ ఖాన్, సిరిమల్లె కిరణ్, నానవరపు సందీప్, రవ్వల



ప్రభాకర్, చోటు, మహేష్, మురళి, నాగపురి రమేష్, అల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు...
భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు
బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు, వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు పురస్కరించుకొని రవిచంద్ర యూత్ వింగ్ సభ్యులు



ఉదయం భద్రకాళి ఆలయంలో రవిచంద్ర గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అనంతరం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందించారు.

# సీసీ షరాఫ్ ఆస్పత్రిపై ఆరోపణలు చేయడం సరికాదు

» 50 ఏళ్లుగా పేద మధ్యతరగతి రోగులకు సేవలు
» బంగారం చోరీ ఘటనపై ఖండించిన ఆస్పత్రి యాజమాన్యం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 24**
కాచిగూడ సీసీ షరాఫ్ (టస్ట్) ఆస్పత్రి ఎలాంటి లాభపేక్ష లేకుండా గత 50 ఏండ్లుగా పేద, మధ్య తరగతి రోగులకు అది తక్కువ ధరల్లో సేవలందిస్తూ మన్నలను పొందుతుందని ఆ ఆస్పత్రి జీఎం పీఎస్ ఎన్ మూర్తి అన్నారు. ఇటీవల హాస్పత్రి లో బంగారం చోరీ ఘటనపై



ఖండిస్తూ శుక్రవారం ఆస్పత్రి యాజమాన్యం విలే కరుల సమావేశం నిర్వహించారు. ఆస్ప త్రి జీఎం (మెడికల్) సోమారెడ్డి, జీఎం (ఫైనాన్స్) శేషాద్రితో పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రోగుల సౌకర్యార్థం కోసం సౌత్ ఇండియాలోనే సీసీషరాఫ్ (టస్ట్) ఆస్పత్రి ద్వారా రోగులకు మెరుగైన సేవ లు అందిస్తూ, వారి ఆరోగ్యలను కాపాడు తూ ముందుకు వెలుతున్నట్లు వారు పేర్కొన్నారు. అలాంటి ఆసుపత్రిపై కొంత మంది ఉద్దేశ పూర్వకంగా ఆస్పత్రిపై పనికట్టుకుని బురద జల్లుతున్నారని వారు ఆరోపించారు.

# సాదాసిదా 36వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కల్వల

**- మరింత సేవ చేసేందుకు మళ్ళీ పోటీలో**
**- ప్రజల ఆశీర్వాదంతో ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తా**
**- మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్**



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 24:**
గెలిచిన గత 5 సంవత్సరాలు డివిజన్ లోనే అందుబాటులో ఉంటూ ఒక లీడర్ ల కాకుండా సామాన్య కార్యకర్తల తిరుగుతూ సమస్యలపై పరిష్కారం చూపించారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్. డివిజన్ అభివృద్ధికి పాటు పడ్డాడు. డివిజన్ లో సమస్య ఉంది అంటే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తూ ఏలాంటి హంగు ఆర్భాటం లేకుండా, గెలిచే ముందు ఏలా ఉన్నాడో ఇప్పుడు అలాగే ఉంటూ ప్రజలతో మమేకమై ఉన్నారు. మళ్ళీ అవకాశం ఇస్తే ప్రజల్లోనే ఉంటూ డివిజన్ అభివృద్ధిలో ముందుకు తీసుకువెళతాను అంటూ ప్రజల్లోకి వెళుతున్నాడు. ఇప్పటికీ డివిజన్ గాంధీనగర్, జై భీమ్ నగర్, బస్టాండ్ కాలనీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, 14 ఫైనాన్స్ నిధులు, సీఎస్ఆర్ నిధులతో డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు, సీసీ రోడ్ లు వేయించారు, డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడం, విధి లైట్లు, నాలాలలో ప్రతి ఎండాకాలం సిల్ట్ తీపియడం, కరోనా సమయంలో కూడా డివిజన్ లో అందరికి స్పందించానని తెలిపారు. తనకు డివిజన్ ప్రజలు కుటుంబంలాంటివారని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి, పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 36వ డివిజన్ నుండి బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# 7వ వార్డులో మార్పుకు నాంది -- కౌన్సిలర్ అభ్యర్థిగా పంతాటి రవీందర్

**- స్థానికుడిగా 24 గంటలు అందుబాటులో ఉండే వ్యక్తిని ఆదరించండి**



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీ 7వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పంతాటి రవీందర్ ఎన్నికల బరిలోకి దిగడం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా, ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడిగా ఆయన పోటీ 7వ వార్డులో రాజకీయ సమీకరణాలను మార్చే అంశంగా మారుతోంది.
ఈ సందర్భంగా పంతాటి రవీందర్ మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్టుగా అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యలను ఎజెండాగా తీసుకుని ప్రభుత్వాలు, అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చిన అనుభవం తనకు ఉందన్నారు. ఎటువంటి పదవి, లాభాపేక్ష లేకుండా ప్రజల గొంతుకగా నిలబడి పోరాడిన తన ప్రయాణమే నేడు రాజకీయ రంగ ప్రవేశానికి బలమని చెప్పారు. అధికారం కోసం కాదు -- బాధ్యత కోసం, పదవుల కోసం కాదు – – పరిష్కారాల కోసం తాను ఎన్నికల బరిలోకి దిగుతున్నానని స్పష్టం చేశారు. 7వ వార్డు ప్రజలు తనను బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా భావించి ఒక్క అవకాశం ఇస్తే, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, ప్రజల మధ్యే ఉంటూ 24 గంటలు అందుబాటులో ఉండే కౌన్సిలర్?గా పని చేస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి మౌలిక సమస్యలపై రాజీపడకుండా పోరాడటమే తన రాజకీయ అజెండా అని ప్రకటించారు. స్వార్థ రాజకీయాలు, కుటిల రాజకీయాలకు తావివ్వకుండా, పార్టీలకు అతీతంగా 7వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని పంతాటి రవీందర్ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకమే తన రాజకీయ బలం అని, ప్రజల ఆశీర్వాదమే తన విజయానికి పునాది అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయకుండా, అవసరమైన చోట అధికారులపై ఒత్తిడి తెచ్చి పనులు చేయించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టంగా చెప్పారు.
మెరుగైన సమాజ నిర్మాణమే తన జీవిత లక్ష్యమని, మహిళలు, యువత, వృద్ధులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడి, హక్కుల కోసం గట్టిగా పోరాడతానని తెలిపారు.
"మీ ఓటుతో నన్ను గెలిపిస్తే, మీ మధ్యే ఉండే కౌన్సిలర్?గా, మీ సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజాప్రతినిధిగా 7వ వార్డును అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తాను" అని పంతాటి రవీందర్ పిలుపునిచ్చారు.

**-- మీ శ్రేయోభిలాషి**
**పంతాటి రవీందర్**
**సదా మీ సేవలో**

# బిఆర్ఎస్ హయంలో 10 సంవత్సరాల అరాచక పాలన

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 24:**
బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల అరాచక పాలన కొనసాగిందని, దాదాపు పది లక్షల కోట్ల రూపాయల అప్పులను మిగిల్చారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆరోపించారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ టాపింగ్ చేయడం వలన సీట్ ఏర్పాటు చేసే విచారణ కొనసాగించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నోటీసులు ఇచ్చిన పాపానికి ఇష్టం వచ్చిన రీతిలో ప్రజాస్వామికంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ఇంకా మేము దొరలము ప్రజలందరూ బానిసలు అనే విధంగానే వారి ప్రవర్తన ఉందన్నారు. ప్రజా సంక్షేమమే పరామాధిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తుంటే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చేయాలనే ఉద్దేశంతోనే దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హరీష్ రావు అబద్ధాలు ఆడడం సరికాదన్నారు. రామగుండం మీద హరీష్ రావు కక్ష కట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. సోలార్ ప్రాజెక్టు కడతామంటే కండ్లు మండి రూ.500 కోట్ల స్కామ్ జరిగిందని ఆరోపించడానికి ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. రామగుండం ప్రజలు ఏం చేశారని ఎమ్మెల్యే హరీష్ ను ప్రశ్నించారు. ప్రశ్నించారు. అధికారంలో లేనప్పుడు పౌర ప్రాజెక్టులు తెస్తామని పాదయాత్రలు చేసిన సంగతి వారు మర్చిపోయారా అని అన్నారు. భూమి, నీరు బొగ్గు ఉన్న ప్రాంతాల్లో పవర్ ప్రాజెక్టులు కడతా అంటే వారికి ఏమి నొప్పి అని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సింగరేణిలో లక్షలాదిమంది కుటుంబీకులు ఉన్నారని వారిపై నిందలు ఎందుకు వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణి మోసం చేసింది గాక కల్లబొల్లి కబుర్లు చెబుతున్న బిఆర్ఎస్
ను రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. డిపెండెంట్ ఉద్యోగాలు పారదర్శకంగా జరుగుతున్నాయి అన్నారు. మారుపేరుల సమస్యలను కూడా తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రామగుండం అని బొందలగడ్డగా మార్చిన సంస్కృతి కేసీఆర్ అని ఆయన అన్నారు. ఎన్నడూ గుర్తించని కాంటాక్ట్ కార్మికులను గుర్తించి రూపాయలు ఐదువేల బోనస్ ను ఇవ్వడం జరిగిందని అన్నారు. 2014 సంవత్సరం నుండి సింగరేణి జరిగిన అవకతవకులపై విచారణ చేయాలని దీనికి టిఆర్ఎస్ అంగీకరిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత జాతీయ రహదారి భద్రత మాసోత్సవం విద్యార్థులకు రోడ్డు భద్రత పై ర్యాలీ

**- హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**





**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 24**
జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద విజ్ఞాన్ స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు మరియు హుజురాబాద్ పట్టణ సీ ఐ కరుణాకర్ నేతృత్వంలో ఈ సందర్భంగా హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ ద్వారా రోడ్డు దాటడం, వేగ నియంత్రణ అవసరం వంటి అంశాలపై వివరించారు.
చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.
విద్యార్థులతో నినాదాలు, పోస్టర్ ప్రదర్శన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి రోడ్డు భద్రత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. "విద్యార్థులే భవిష్యత్తు రోడ్డు వినియోగదారులు. వారిలో ఇప్పుడే భద్రతా అలవాట్లు పెంపొందిస్తే సమాజం సురక్షితంగా మారుతుంది" అన్నారు. అనంతరం హుజురాబాద్ సీఐ కరుణాకర్ మాట్లాడు హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడుకోండి", "అతివేగం ప్రమాదకరం", మరియు "మద్యం సేవించి వాహనం నడపరాదు" వంటి ప్లకార్డులతో విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారులకు అవగాహన కల్పించడం రహదారి ప్రమాదాల సంఖ్యను తగ్గించడం ఈ ర్యాలీల ప్రధాన లక్ష్యం. ముఖ్య ఉద్దేశ్యం ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారులకు అవగాహన కల్పించడం మరియు రహదారి ప్రమాదాల సంఖ్యను తగ్గించడం ఈ ర్యాలీల ప్రధాన లక్ష్యం.ప్రదర్శనలున్ని ప్రాంతాల్లో విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాధాన్యతను వివరిస్తూ వీధి నాటకాలు మరియు 'రోడ్ సేఫ్టీ' డెమోలు నిర్వహిస్తున్నారు ప్రతిజ్ఞ ర్యాలీ అనంతరం విద్యార్థులందరూ తాము ట్రాఫిక్ నియమాలను పాటిస్తామని, ఇతరులను కూడా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కోటేశ్వర్ రవాణా మరియు స్కూల్ ఇబ్బంది విద్యార్థులు శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఖని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో వార్షికోత్సవ పూజలు

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 24:**



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం బి గెస్ట్ హౌస్ సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, చండీయాగం నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి జన్మ నక్షత్ర, ఉత్తరాభాద్ర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ, పురోహితులు అమరవాది లక్ష్మణాచార్యులు బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక గణపతి పూజలు, చండీయాగం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుర్రాల చంద్రశేఖర్, వైస్ చైర్మన్ రావుల స్వరాజ్, ట్రెజరర్ బండి రాజేష్, ఈర్ల రాజయ్య, అప్పరాజు ప్రభాకర్, బర్ల మల్లయ్య, బొజ్జ ఉప్పలయ్య, శ్రీనివాస్, ఇస్తారి, సాంబయ్య, అనవేన నర్సయ్య, చిగురు కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేంద్ర రావు.

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 24**





కరీంనగర్ మార్కెట్ రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు రాజేంద్ర రావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అర్చన ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలువురు కాంగ్రెస్ నేతలు, ఆలయ ధర్మకర్తలు, ఆలయ అధికారులు భక్తులు పలువురు ప్రతినిధులతో కలిసి రాజేందర్ రావు ఊరేగింపుగా వెళ్లి పాత బజార్ లోని శివాలయం నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయానికి పుట్ట బంగారం తీసుకొచ్చారు. శివాలయంలో రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్ట బంగారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమాల్లో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆలయ అధికారులు ఆలయ ధర్మకర్తలు పలువురు నేతలు మహిళలు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320+ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 24**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ సౌజన్యంతో లయన్ లేడీ బోయినపల్లి సరళ, ఖీఔజ మేనకోడలైన బల్మూరి అశోక్ రావు హరిత ల దాతృత్వంతో స్థానిక కరీంనగర్ లోని రైతు బజార్ వద్ద 300 మంది అవసరార్థులకు ఉచిత అల్పాహార వితరణ చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో లయన్ మంద వెంకటరమణారెడ్డి, మైక్రో క్యాబినెట్ మెంబర్ లయన్ లేడీ బోయినపల్లి సరళ ఖీఔజ , లయన్ పాత కిరణ్ కుమార్ అధ్యక్షులు,లయన్ రోండ్ల ప్రభాకర్ రెడ్డి ,కార్యదర్శి లయన్ తొడుపునూరి నాగశేషు, కోశాధికారి లయన్ ఉమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగినది .

# కూచిపూడి కళాకారణి ఉజ్వలకు అరుదైన అవకాశం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 24:**



గోదావరిఖని పట్టణానికి చెందిన ప్రముఖ కూచిపూడి కళాకారణి గుమ్మడి ఉజ్వలకు అరుదైన అవకాశం దక్కింది. ప్రతి సంవత్సరం న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద నిర్వహించే గణతంత్ర వేడుకల్లో వివిధ రాష్ట్రాల సంస్కృతులను, సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు తమ నృత్యాల ద్వారా కూచిపూడి నృత్యం ప్రదర్శించనున్నారు. అయితే ఈసారి పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని చెందిన నృత్య ఖని వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వలకు రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవకాశం దక్కించుకున్నారు. భారత సంస్కృతిక శాఖ నుంచి అందిన ఆహ్వానం మేరకు గణతంత్ర వేడుకల్లో ఆమె నాట్య ప్రదర్శన ఇవ్వనున్నారు.కాగా తెలంగాణ రాష్ట్రం నుంచి మొత్తం 30 మందిని ఎంపిక చేయగా అందులో గోదావరిఖనికి చెందిన ఉజ్వల ఎంపీగా కావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీరంతా ఈనెల 26 న దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నిర్వహించే గణతంత్ర వేడుకల్లో కూచిపూడి నృత్యం ప్రదర్శించనున్నారు.ఈ మేరకు ఇప్పటికే ఢిల్లీకి చేరుకొని సాధనలో మునిగిపోయారు. సాంస్కృతిక సాంప్రదాయాలను తరతరాలుగా కాపాడుతున్న కళాకారులకు మరింత వన్నె తెచ్చేలా కీర్తి పెంచాలని పలువురు ఉజ్వలను కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జడ్పీటీసి ఎంపిటీసి ఎన్నికలనునిర్వహించేనా..???

» రిజర్వేషన్ల పర్వంతో ఆశా పడుతున్న అభ్యర్థుల ఆశలు నిరాశలేనా!!!

» పురపాలిక ఎన్నికల అనంతరం జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలు నిర్వహిస్తారు అనే ఆశ నిరుత్సాహాలతో ఆశాపరులు...!!?

» జడ్పీటిసి ఎంపిటిసి రిజర్వేషన్లప్రకటనతోనిత్యం మందు విందు వినోదాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్నఆశ పరులు .!!!

» పురపాలక సంఘం ఎన్నికల అనంతరం జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలను నిర్వహించాలి

» జడ్పీటిసి ఎంపిటిసి రిజర్వేషన్ల అభ్యర్థులు ప్రభుత్వానికి విన్నపం చేస్తున్నామని తెలిపిన

» జడ్పీటిసి ఎంపీటీసీ పదవులను ఆశిస్తున్న అభ్యర్థులు!!!

భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట



ప్రతినిధి జనవరి 24

తెలంగాణ రాష్ట్రంలో రానున్న జడ్పీటిసి ఎంపీటీసీ ఎన్నికలను తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందా లేదాఅనే స్వభావాన్ని పక్కన పెట్టి జెడ్పీటిసి ఎంపిటిసిల రిజర్వేషన్ల పర్వంతో ఎవరికి వారే యమునా తీరే అనే విధంగానే వారి యొక్క మండల గ్రామాల కేంద్రాలలో అనుచరులతో నిత్యం వారితో మమేకంగా ఉంటూ ఇప్పటినుండే జెడ్పీటిసి ఎంపీటీసీలుగా నిలబడాలనే ఆశాపరులు అందరితో కలిసి మెలసి ఉంటూ వారికి కొదొ గొప్ప దక్షిణ ఇచ్చుకుంటూ ఇప్పటినుండేప్రచారాలనుమొదలు చేసుకుంటున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పీటిసి ఎంపీటీసీ ఎన్నికలను రద్దు చేస్తామని ప్రకటనలతో జడ్పీటిసి ఎంపిటిసి గా నిలబడే ఆశాపరులు వెనుకంజ వేయకుండా వారి ప్రయత్నం వారే చేసుకుంటున్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జెడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలను నిర్వహిస్తే తాము పార్టీ తరపు నుండి కాకుండా స్వతంత్ర అభ్యర్థిగా నిలబడేఆలోచనల్ని జడ్పీటిసిఎంపిటిసిగాఉంటామని ఎవరికి వారే వారి ధీమాలు వ్యక్తం చేస్తున్నారు మునిసిపల్ ఎన్నికల అనంతరం జడ్పీటిసి ఎంపిటిసిఎలక్షన్లునిర్వహిస్తారో లేదో తెలియని అయోమయ పరిస్థితిలో ఆశాపరులు పలువురు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారుజడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలు కచ్చితంగా నిర్వహించాలని పలు పార్టీ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై డిమాండ్ చేస్తున్నారని మండలం అభివృద్ధి చెందాలి అంటే ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహిస్తే ఎంపీటీసీలు అధిక మెజార్టీ గెలుపొందిన పార్టీ అభ్యర్థిని ఎంపీపీగా ఎన్నుకుంటే మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని మండలానికి ఒక జెడ్పీటిసి అభ్యర్థి ఉంటే జిల్లా స్థాయిలో జెడ్పీటిసి కివచ్చినటువంటి నిధులను తమ మండల కేంద్రాలకు తీసుకువస్తారని అలాంటి జడ్పీటిసి ఎంపిటిసి లను ప్రస్తుత పరిపాలన సాగిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని పలు ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు చేస్తున్నారు మండలం బాగుపడాలి అంటే ఎంపిటిసి ఎన్నికలను నిర్వహిస్తే ఎంపీపీ మండలానికి బాధ్యత ఉంటాడని జెడ్పీటిసి ఎన్నికలు నిర్వహిస్తే జిల్లాలోని మండల కేంద్రానికి వచ్చినటువంటి జడ్పీటిసి నిధులను తీసుకువచ్చి మండలనీ అభివృద్ధి చేసే విధంగానే వారి పరిపాలన సాగుతుందని అలాంటి జడ్పీటిసి ఎంపిటిసి వ్యవస్థను రద్దు చేయడం సమంజసంకాదని ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు చేస్తున్నారు పురపాలిక ఎన్నికల అనంతరం జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలను నిర్వహిస్తేనే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పరిపాలనలోకి రావచ్చు తెలంగాణ రాష్ట్రంలో లేని పోనీ రాజకీయం చేయకుండా గతంలో జరుగుతున్నటువంటి పదవులను రద్దు చేయడం తెలంగాణ ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతవరకు సమంజసమని పలు పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు

# 39వ డివిజన్ ప్రజలకు సేవే లక్ష్యంగా ముందుకు

– తిప్పారపు మానస శరత్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 24:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ తనకు కుటుంబంలాంటిదని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని, డివిజన్ కార్పొరేటర్ గా బరిలో ఉంటానని తిప్పారపు మానస శరత్ అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని అన్నారు. వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి, పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 39వ డివిజన్ నుండి బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని మాటిచ్చారు.

# బిఆర్ఎస్ హయాంలో కరీంనగర్ నగర పాలక సంస్థలో విచ్చలవిడిగా అవినీతి

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 24**

బీఆర్ ఎస్ హయాంలో కరీంనగర్ నగరపాలక సంస్థలో విచ్చలవిడిగా అవినీతి, విదేశాలలో ఉన్న వ్యక్తి పేరు మీద దొంగ సంతకాలు చేసి కాంట్రాక్టులు తీసుకొని అవినీతిని పాల్పడ్డారనీ కరీంనగర్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన పత్రిక సమావేశంలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పది సంవత్సరాలుగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అనేక వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటిలోనూ విచ్చలవిడిగా అవినీతి జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయనీ ,ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ , మాజీ మేయర్ సునీల్ రావు పూర్తి సహకారంతో ఈ అవినీతి సాగిందని ఆరోపించారు.

ప్రత్యేకంగా పాత హుస్నేనీపుర వార్డులు 7, 8తో పాటు కొత్తగా ఏర్పడిన 27, 5 వార్డుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉందని తెలిపారు. మజ్లిస్ పార్టీ నాయకుడు, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ పెద్ద కుమారుడు ఇబ్రహీం అబ్బాస్ 2016 ఆగస్టు నుంచి సౌదీ అరేబియాలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ, ఆయన పేరుపై దొంగ సంతకాలు చేసి కాంట్రాక్టులు తీసుకుని, హుస్నేనీపుర అభివృద్ధికి కేటాయించిన నిధులను స్వలాభానికి వినియోగించుకున్నారని ఆరోపించారు.విదేశాల్లో నివసిస్తున్న వ్యక్తి పేరుపై దొంగ సంతకాలు చేసి కాంట్రాక్టులు పొందడం, వాటికి అధికారులు ఆమోదాలు ఇవ్వడం, బిల్లులు చెల్లించడం, ఇవి రాజకీయ నాయకుల సహకారం లేకుండా




జరగవని స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ అంశంపై 15 జనవరి 2020న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, 22 ఫిబ్రవరి 2020న ప్రజావాణిలో మరోసారి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. మళ్లీ 25 జనవరి 2024న జిల్లా కలెక్టర్‌కు, అలాగే పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్, విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖలు జణహీూకు ఫిర్యాదు చేసినా విచారణ జరగలేదని తెలిపారు.

25 జనవరి 2024న తెలంగాణ లోకాయుక్త సంస్థను ఆశ్రయించగా, వారి ఆదేశాల మేరకు 4 అక్టోబర్ 2024న కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ తమ విచారణ నివేదికను జణహీూ ద్వారా లోకాయుక్తకు సమర్పించారు. ఆ నివేదికలో 2016 నుంచి ఇబ్రహీం అబ్బాస్ పేరుపై ఎలాంటి కాంట్రాక్టులు ఇవ్వలేదని పేర్కొనడం పూర్తిగా అవాస్తవమని ఆరోపించారు.వాస్తవానికి 19 ఫిబ్రవరి 2021న సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన వివరాల్లో, ఇబ్రహీం అబ్బాస్ పేరుపై 34 కాంట్రాక్టులు, వాటికి సంబంధించిన చెల్లింపుల వివరాలు, చెక్ నంబర్లు, తేదీలు స్పష్టంగా ఉన్నాయని వెల్లడించారు.కావున అవినీతిని కప్పిపుచ్చేందుకు లోకాయుక్తకు తప్పుడు నివేదిక సమర్పించి, దోషులను రక్షించే ప్రయత్నం మున్సిపల్ అధికారులు చేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై పునర్విచారణ జరిపి, విదేశాల్లో ఉన్న వ్యక్తి పేరుపై దొంగ సంతకాలు చేసి హుస్నేనీపుర అభివృద్ధి నిధుల్లో జరిగిన అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేసి, బాధ్యులైన ాజు, ఇజు, జుజు, ాజు, వర్క్ ఇన్స్పెక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని డిస్ట్రిక్ట్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అబ్దుల్ జమీల్, మైనారిటీ జిల్లా స్పోక్స్‌పర్సన్, హుస్నేనీపురలో జరిగిన అవినీతిపై పూర్తి వివరాలను మీడియా ముందు వెల్లడించారు.

ఈ సమావేశంలో మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ (మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు),
మొహమ్మద్ ఖలీముద్దీన్ (మైనారిటీఉపాధ్యక్షులు), లయీక్ ఖాద్రి, నిహాల్ అహ్మద్, మొహమ్మద్ అమీర్, షేక్ చాంద్ (కాంగ్రెస్ సీనియర్ నాయకులు)
షబానా మొహమ్మద్ (మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు), షేక్ అజిముద్దీన్,
మొహమ్మద్ అజమత్, మొహమ్మద్ హనీఫ్, సయ్యద్ ఖలీల్,
అబ్దుల్ బారి, బషీరుద్దీన్, ఆరిఫ్ ఖాన్, షాహిద్ అఫ్రిది, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభంగా భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవం

–పాల్గొన్న రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా అందోల్ లో వెలిసిన ఎంతో చరిత్ర కలిగిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ గోదా భూనీళా సమేత రంగనాథ స్వామి కళ్యాణోత్సవం ఎంతో వైభవంగా, కనులపండుగా నిర్వహించారు. ఈ



కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అందోల్ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి ఈ సందర్భంగా మంత్రి సామాన్య భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదంతో పాటు తీర్థప్రసాదాలను తీసుకున్నారు. దీంతో ఆలయ పరిశీల ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకుంది. కళ్యాణోత్సవం వేడుకల్లో భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, ఎస్. రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, ప్రవీణ్, మున్నూరు కిషన్, ప్రదీప్ గౌడ్, గుర్రపు కృష్ణ, పెద్ద ఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ 62వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పూరెల్ల సరోజ మధు అనుచరులతో కాంగ్రెస్ లో చేరిక

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 24**

62 డివిజనకు చెందిన దంపతులు పూరెల్ల సరోజ మధు,200 మంది అనుచరులతో పాటు 36,27 డివిజన్లకు చెందిన వారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలి చాలా రాజేందర్ రావు, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టిఏ



నెంబర్ పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించినారు.

ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం తో పాటు నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల హయాంలో అనేక అవినీతి,అక్రమాలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై బిఆర్ఎస్, బిజెపి పార్టీలను వీడి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.

పూరెల్ల సరోజ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి బిఆర్ ఎస్ పార్టీలో ఉన్నాననీ, దాంట్లో మహిళలకు ప్రాధాన్యత లేదనీ, కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిసి డివిజన్ ప్రజల కోరిక మేరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని డివిజన్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన సహాయం చేయడానికి నేను ముందు వరసలో ఉంటా అని, బంపర్ మెజార్టీతో గెలిచి వస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, మల్లికార్జున రాజేందర్, శ్రావణ్ నాయక్, మూల రవీందర్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్,చర్ల పద్మ, ఉప్పరి విశాల్,కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

# వేగంగా ఆటోను ఢీకొన్న టూవీలర్ ప్రమాదంలో ఆటోలోని మహిళ మృతి

**భారతీయ వెలుగు గుంటూరు,జనవరి24**

గుంటూరు జిల్లా మండలంలోని నిడుముక్కల గ్రామ శివారులో కోళ్ల ఫారం వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నుంచి మోతదక గ్రామానికి వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం అతివేగంతో వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఓ మహిళ (53) అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు మహిళలకు, ఆటో డ్రైవర్‌తోపాటు.. ద్విచక్రవాహనం మీద ఉన్న యువకుడు, ఇద్దరు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను గుంటూరు,

# నాలుగు బైకులను దాహం చేసినందుకు అరెస్టు చేసిన వెల్దుర్తి పోలీసులు

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 24**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన బైక్ దహనాలకు సంబంధించి తలారి సింధు పిర్యాదు చేయడంతోకేసు దర్యాప్తులో భాగంగా అనుమానితుని సుంకే శరత్ ని కస్టడీలోకి తీసుకొని విచారించగా, శుక్రవారం అర్ధరాత్రి జరిగిన బైక్ దహనాలతో పాటు గతంలో జరిగిన 2 బైక్ లను తానే దహనం చేసినట్లు ఒప్పుకోవడం జరిగిందని

నిందితుడు ఏటువంటి పని చేయకుండా గ్రామంలో అవరాగా తిరుగుతుంటాడు. గతంలో అతను పెట్రోల్ దొంగతనం చేస్తుండగా తలారి సింధు అది చూసి నిందితుని అమ్మకు చెప్పడంతో వారిపై వైరం కక్ష పెంచుకున్నాడు. అంతేకాకుండా నిందితుడు తన బైక్ పై రాష్ గా వెళ్లిందుకు పలుమార్లు పోతుల శివరామ్






మందలించడంతో అతని పై కక్ష పెంచుకున్నాడు. మిగతా బైక్ లు తన స్నేహితులు భాను, మహేందర్ లకు సంబంధించినవి. వారి మధ్య ఉన్న వైషమ్యాల వల్ల కక్ష పెంచుకున్నాడు. వీరందరికీ ఏలగ్యానా నష్టం పరచాలనే ఉద్దేశంతో వారికి సంబంధించిన బైక్ లను దహనం చేసాడు. నిందితుని వాగ్మూలం రికార్డ్ చేసి అరెస్ట్ చేయడం జరిగిందని వెల్దుర్తి పోలీస్ సిబ్బంది తెలియజేశారు

# పన్నులు చెల్లించని వారికి ఎన్నికల బరిలో చోటు లేదు

## -- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ స్పష్టం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ప్రజాధనానికి సంబంధించిన ఏ ఒక్క రూపాయి పన్ను కూడా బాకీ లేకుండా పూర్తిగా చెల్లించి ఉండాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఖచ్చితంగా ప్రకటించారు. అలాగే అభ్యర్థిని బలపరిచే వ్యక్తులు సైతం పన్నుల విషయంలో పూర్తిస్థాయి బాధ్యత వహించాల్సిందేనని ఆయన




తేల్చిచెప్పారు.
శనివారం విడుదల చేసిన ప్రకటనలో కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మాత్రమే కాకుండా, వారికి మద్దతుగా నిలిచే వ్యక్తులు కూడా ఇంటి పన్నులు, నల్ల పన్నులు, ఇతర మున్సిపల్ బకాయిలను పూర్తిగా చెల్లించిన తర్వాతే నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా బలపరిచే వ్యక్తులకు చెందిన దుకాణాలు, వ్యాపార సంస్థలు ఉన్నట్లయితే, వాటికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించకుండా నామినేషన్‌కు అనుమతి ఉండదని ఆయన హెచ్చరించారు.
పన్నుల బకాయిలు ఉన్న అభ్యర్థులు లేదా బలపరిచే వ్యక్తులు నామినేషన్ దాఖలు చేస్తే, ఎటువంటి సడలింపులు, ఒత్తిళ్లు, సిఫార్సులు పనిచేయవని, అలాంటి నామినేషన్లు చట్టప్రకారం వెంటనే తిరస్కరించబడతాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ కఠిన హెచ్చరిక జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రజాప్రతినిధులను ఎంపిక చేయడమే ఈ చర్యల ప్రధాన

## జనసేనలో సంచలన చేరిక - ఉమ్మడి కరీంనగర్ రాజకీయాల్లో దిశ మార్చే అడుగు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట**
తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ఆర్.కే. సాగర్ దూకుడైన నాయకత్వంలో బోళ్ల కార్తీక్ జనసేన పార్టీలో అధికారికంగా చేరడం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ చేరికతో జిల్లాలో ఉన్నత రాజకీయ సమీకరణాలు కదలికలోకి వచ్చాయని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.
ప్రజాసేవే ధ్యేయంగా, అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానానికి ఆకర్షితుడై జనసేన గూటికి చేరిన బోళ్ల కార్తీక్ నిర్ణయం, ఇప్పటివరకు కొనసాగిన అధికార




రాజకీయాలకు బలమైన ప్రత్యామ్నాయంగా మారుతున్న జనసేన ప్రస్థానానికి మరో బలమైన ముద్రగా నిలిచింది. యువతలో బలమైన ప్రభావం కలిగిన నాయకుడి చేరికతో పార్టీ బలం గణనీయంగా పెరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ఈ సందర్భంగా ఆర్.కే. సాగర్ మాట్లాడుతూ,
"ప్రజల్లో నిలకడగా పనిచేసే నాయకులు ఒకొక్కరుగా జనసేన వైపు రావడం సహజం. ఇది ఎవరి వ్యూహం కాదూ ప్రజల తీర్పు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇకపై రాజకీయాలు పాత పద్ధతుల్లో సాగవు" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.
బోళ్ల కార్తీక్ మాట్లాడుతూ,
"అధికారమే లక్ష్యంగా చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజల గౌరవం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడుతున్న జనసేనలో ఉండటమే నా బాధ్యత. మాట కాదూ పని ద్వారా సమాధానం ఇస్తాను" అంటూ స్పష్టమైన హెచ్చరిక ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పార్టీలో కొత్త జోష్ నింపారు. ఈ చేరికతో రానున్న రోజుల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ వాతావరణం పూర్తిగా మారనుందని, జనసేన ఇకపై తేలికగా తీసుకునే పార్టీ కాదన్న సందేశం బలంగా వెళ్లిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# సమ్మక్క జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వొద్దు**
**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలు**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 24:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో నిర్వహించనున్న సమ్మక్క --సారలమ్మ జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం గోదావరి బ్రిడ్జ్ సమీపంలోని జాతర ప్రాంగణాన్ని పోలీసు అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను



సమీక్షించారు. సమ్మక్క --సారలమ్మ గద్దెలను దర్శించి మొక్కులు చెల్లించిన అనంతరం జాతర పరిసర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, సీసీ కెమెరాల ఏర్పాటు, మహిళల భద్రత వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. భారీ గేట్లు, పార్కింగ్ ప్రాంతాలు, భద్రతా ఏర్పాట్లను మరోసారి సమగ్రంగా తనిఖీ చేయాలని ఆదేశిస్తూ, జాతర సమయంలో వాహనాలను పోలీసులు నిర్ణయించిన ప్రదేశాల్లోనే నిలపాలని ప్రజలకు సూచించారు. ఈ పర్యటనలో సీపీతో పాటు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ ఏఓ కాంతరెడ్డి, ఫౌండేషన్ బంగారి రాజయ్య, సింగరేణి శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట 7వ వార్డులో రాజకీయ తుఫాన్ -- కాంగ్రెస్ బరిలో పంతాటి రవీందర్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు దుర్గా కాలనీ నుంచి మున్సిపల్ కౌన్సిలర్ బరిలో నిలుస్తున్న పంతాటి రవీందర్ పేరు ప్రస్తుతం జమ్మికుంట రాజకీయాల్లో సంచలనంగా మారింది. రైతుగా జీవనం సాగిస్తూ, జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన రవీందర్ ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా అన్ని రాజకీయ పార్టీలకు సుపరిచితుడు.
జర్నలిస్టుగా ప్రజల గళంగా నిలిచి, అన్యాయాలపై ప్రశ్నించిన రవీందర్ గత 30 సంవత్సరాలుగా బీజేపీలో కీలక పాత్ర పోషిస్తూ రాజకీయ అనుభవాన్ని సంపాదించారు. అయితే ప్రజల ఆకాంక్షలు, మారుతున్న రాజకీయ పరిస్థితులను ముందుగానే గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయన ప్రజాదరణను గుర్తించి ముందుకు తీసుకువచ్చింది.



ఇటీవల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి దూకుడైన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పంతాటి రవీందర్, ఇకపై 7వ వార్డులో కాంగ్రెస్ జెండాను గట్టిగా ఎగరేసేందుకు సిద్ధమయ్యారు. ఈ చేరికతో జమ్మికుంట రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపిరి వచ్చిందని రాజకీయ వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి.
ఈ సందర్భంగా పంతాటి రవీందర్ మాట్లాడుతూ,
"ఇన్ని సంవత్సరాలు ప్రజల మధ్యే ఉన్నానూ వారి కష్టాలు నాకు తెలుసు. 7వ వార్డు దుర్గా కాలనీ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, మాటలతో కాదు -- పనితో నా సేవ చూపిస్తాను. పేరుపేరునా ప్రతి ఇంటికీ వెళ్లి మీ ఆశీర్వాదం కోరుతున్నాను" అంటూ గట్టి సందేశం ఇచ్చారు.
ప్రజల నుంచి వచ్చిన నాయకుడిగా, సమస్యలపై పోరాడిన వ్యక్తిగా పంతాటి రవీందర్ బరిలో ఉండటంతో 7వ వార్డులో పోటీ ఒక్కసారిగా హీట్ ఎక్కింది. ఈ ఎన్నికలు కేవలం గెలుపు--ఓటమి కాదూ ప్రజల నమ్మకానికి పరీక్షగా మారాయి అనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# తల్లిదండ్రులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత

**- ఖని వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ ఇంద్రాసేనారెడ్డి**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 24:**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు, అరైవ్--అలైవ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్?టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడ్ మార్నింగ్ స్కూల్ లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ ఇంద్రాసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి



ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడంతో పాటు వాహనాలు నడిపే సమయంలో తల్లిదండ్రులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యల వల్ల జరిగే నష్టాలను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, అధిక వేగంతో ప్రయాణించడం ప్రాణాలకు ముప్పుగా మారుతుందని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలను క్రమంగా పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యుల వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఉండేలా చూసుకోవాలని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అనూష, స్కూల్ డైరెక్టర్ సమ్మ రెడ్డి, ఉపాధ్యాయులు రజిత, మమతా, చందు, బ్లూ కోట్స్ సిబ్బంది మహేష్, సతీష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో హైదరాబాదీలు

**- మయన్మార్-థాయి సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులు**
**- వ్యవహారాన్ని విదేశాంగ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన అసద్**

విదేశాల్లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి, హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు యువకులు థాయ్‌ల్యాండ్-మయన్మార్ సరిహద్దులో చిక్కుకుపోయారు. యువకుల్లో ఒకరు ఉస్మాన్‌నగర్‌కు చెందిన వారు కాగా మరో ఇద్దరు మౌలాలీ, బంజారాహిల్స్‌లకు చెందిన వారు. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని నమ్మించిన సైబర్ ముఠా.. వీరిని 15 రోజుల క్రితం థాయ్‌లాండ్‌కు రప్పించుకుంది. అక్కడకు వెళ్లిన తర్వాత ఉద్యోగం ఇవ్వకుండా, మయన్మార్ సరిహద్దుల్లోని నిర్బంధ శిబిరాల్లో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇదే విషయాన్ని బాధితులు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాధితుల్లో ఓ యువకుని తల్లి రెండు రోజుల క్రితం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి తన కుమారుడిని రక్షించాలని వేడుకుంది. దీనిపై స్పందించిన ఎంపీ.. విషయాన్ని విదేశాంగ మంత్రి జయశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌తో పాటు దక్షిణ భారత దేశం నుంచి మొత్తం 16 మంది ఇలాగే సైబర్ మోసగాళ్లు చేతిలో మోసపోయి అక్కడే చిక్కుకున్నారని, వారందరనీ సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు.

# అమెరికాలో దారుణ ఘటన కుటుంబ తగాదాలతో నరమేథం

**- భారత సంతతి వ్యక్తి కాల్పుల్లో భార్య మరో ముగ్గురు హతం**

**భారతీయ వెలుగు న్యూయార్క్,జనవరి24**
అమెరికాలో భారత సంతతికి చెందిన నలుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. కుటుంబ తగాదాల వల్ల ఓ వ్యక్తి తన భార్యతో పాటు బంధువులను కాల్చి చంపాడు. జార్జియాలోని లారెన్స్‌విల్లే నగరంలో అమెరికా కాలమానం ప్రకారం శు క్రవారం ఉదయం జరిగిన ఈ ఘటనకు సంబంధించి విజయ్ కుమార్ (51)ను పోలీసులు అరెస్టు చేశారు. మీడియా కథనాల ప్రకారం..
కాల్పుల విషయం పోలీసులకు ఫోన్‌కాల్ ద్వారా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా.. అక్కడ నలుగురు భారత సంతతి వ్యక్తులు విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కుటుంబ తగాదాల వల్లే విజయ్‌కుమార్ వారిని కాల్చి చంపాడని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. మృతులను కుమార్ భార్య మీను డోగ్రా (43), బంధువులు గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (33), హరీష్ చందర్(38)గా గుర్తించారు. కాల్పుల సమయంలో ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఆత్మరక్షణ కోసం వారు ఒక గదిలో దాక్కున్నారని పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు తమకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతోనే.. విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. పిల్లలను సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఇక, ఈ ఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ జనరల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. నిందితుడు అరెస్టయ్యాడని.. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొంది.

## యధాతథంగా టిహమ్ కార్యాలయం

టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు.టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

# కాశ్మీర్‌లో మంచు దుప్పటి

జమ్మూకశ్మీర్‌లో భారీ హిమపాతం కురుస్తోంది. రెండ్రోజుల నుంచి విపరీతంగా మంచు కురుస్తుండటంతో పలు ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. గందేర్బల్, రాజౌరీలోని ప్రాంతాలు, మాతా వైష్ణో దేవి ఆలయంపై దట్టమైన మంచు కప్పేసింది. కొన్ని ప్రాంతాల్లో మంచు అడుగుల మేర పేరుకుపోవడంతో యంత్రాల సాయంతో తొలగిస్తున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా పలు రోడ్లను మూసేశారు. కీలక ప్రాంతాల్లో రైల్వే సేవలను రద్దు చేశారు.

## కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి

**- అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది**
**- కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు**

సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు, విశాఖ స్టీల్ ఎలాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. స్టీల్ ఎ లాంట్‌పై ఉన్న ఆర్థిక భారం తగ్గించేందుకే అఎ౼ూఈ బలగాల ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ఎ లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ఎ లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..

# రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సామరస్యంతో జరుపుకోవాలి,

**● మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,**

రంజాన్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్ లతో కలిసి మండలాల తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) పి. చంద్రయ్య మాట్లాడుతూ రంజాన్



మాసంను పురస్కరించుకొని పండుగను సామరస్యంగా, శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. రంజాన్ మాసం, ఇఫ్తార్ నిర్వహణ కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, ఇతర సౌకర్యాలపై శ్రద్ధ వహించాలని, ప్రార్థన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో శాంతి భద్రతల



పరిరక్షణకు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, మార్కెట్, మసీదుల సమీపంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మసీదులు, ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులలో సరైన లైటింగ్ వ్యవస్థ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బాలికా సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలి

మహబూబాబాద్ జిల్లా లో

లింగ వివక్షత రూపుమాపి బాలికలను కూడా బాలుర తో సమానంగా చూసే దృక్పథం ఇంటి నుంచే ప్రారంభం కావాలని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ న్యాయవాది వై చెన్న మల్లారెడ్డి అన్నారు. ముఖ్యంగా పిండస్థ శిశు వు దశనుంచే ఈ వివక్షతకు అంతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బయ్యారం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లోని బాలికలకు వివిధ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన మధ్యవర్తి గా




తాను కోర్టులలో ఎన్నో కేసులను రాజీమార్గంలో పరిష్కరించే ప్రయత్నం చేశానని వీటిలో కుటుంబ తగాదాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు ఇటువంటి కుటుంబ తగాలాలలో ముఖ్యంగా లింగ వివక్షత వల్లనే సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తల్లిదండ్రులు తమ దృక్పథన్ని మార్చుకున్నప్పుడు మాత్రమే



సమాజం కూడా మార్పు చెందుతుందని అన్నారు కార్యక్రమంలో ఆయన ఉచిత న్యాయ సేవలు బాల్య వివాహ నిషేధ చట్టం తదితరాలను వివరించారు. అనంతరం విద్యార్థినులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నీలిమ మరియు బోధనా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరం...

**●ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ప్రారంభించిన..**

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో తుక్కాపూర్ గ్రామం నందు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ప్రారంభించిన తుక్కాపురం గ్రామ సర్పంచ్ జనగాం పాండు...

ఈ పశు వైద్య శిబిరం నందు స్థానిక బొల్లేపల్లి డాక్టర్ ప్రత్యూష పాల్గొని ఎదకు రాని పశువులకు మరియు చూడు పరీక్షలు మరియు దూడలకు నటల ముందు త్రాగించడం జరిగింది.. సర్పంచ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి సంపదపై ఆధారపడుతున్న రైతాంగానికి



ఇట్లాంటి వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని పాడి సంపద పెంపొందించుకోవాలని ఈనాటి లేగ దూడలే రేపటికి పాడి సంపదకు నాంది అని తెలిపారు ఈ శిబిరం నందు స్థానిక నాగిరెడ్డిపల్లి వైద్యులు రజిత గోపాలమిత్ర సూపర్వైజర్ గిరిబాబు మరియు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాసాల



లింగస్వామి యాదవ్ వార్డు మెంబర్ లు జనగాం మహేష్ దొమ్మాటి భాగ్యలక్ష్మి ఎల్లకొండ అలివేల మాజీ ఉపసర్పంచ్ ముందు సతీష్ యాదవ్ డీల్ డి ఎ మాజీ డైరెక్టర్ మద్రి మల్లారెడ్డి కాసాని వెంకటేష్ మరియు గోపాలమిత్ర జంగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలో 7 కోట్ల 20 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి

మహిళా సంఘాలకు 11 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జనవరి 24)

అంతకుముందు రాయికల్ మార్కండేయ ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

రాయికల్ మండల పట్టణ నాయకులు అభివృద్ధి పనులకు విచ్చేసిన మంత్రిగారిని



శాలువాతో సత్కరించారు. రాయికల్ పట్టణానికి చెందిన 5గురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 4లక్షల 50వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ రాజా గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు గాజెంగి నందయ్య, తీసీశీ మధుసూదన్ కమిషనర్ నాగరాజు ఎమ్మార్వో నాగార్జున ఎంపీడీవో చిరంజీవి మెప్మ ఖశీ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు జ్యోతి లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు మాజీ పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి సీనియర్ నాయకులు రవీందర్ రావు పడిగేల రవీందర్ రెడ్డి కోల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ మండల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమలులోకి వాహన రిజిస్ట్రేషన్ నూతన విధానం,

**● మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ,**

ప్రభుత్వ ఆదేశానుసారం వాహన రిజిస్ట్రేషన్ లో నూతన విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన మోటార్ సైకిళ్ళు, లైట్ మోటార్ వాహనాల రిజిస్ట్రేషన్ వాహనం కొనుగోలు చేసిన డీలర్ పాయింట్ వద్ద జరిగేలా వాహనదారుల సౌలభ్యం కొరకు సాఫ్ట్ వేర్ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై మోటార్ సైకిళ్ళు, లైట్ మోటార్ వాహనాల డీలర్లతో సమావేశం నిర్వహించి నూతన విధానంపై వివరించడంతో పాటు విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

# పచ్చర్లబోడుతండా గ్రామంలో బానోతు శంకర్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

భువనగిరి మండలంలోని, పచ్చర్లబోడుతండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన శ్రీ బానోతు శంకర్ కాంగ్రెస్ పార్టీ తరపు సర్పంచ్ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా మరియు కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేయకుండా బి.ఆర్.ఎస్. పార్టీ వారికి అనుకూలంగా ప్రచారం చేసి మన పార్టీకి అన్యాయము చేసినాడు. కాంగ్రెస్ పార్టీ లైన్ దాటితే వెయిట్ తప్పదు. వాటికి వ్యతిరేక గరిక కార్యకలాపాలు పాలు పడితే గ్రామ శిక్షణ చర్యలు ఉంటాయి.కుంభం అనిల్ కుమార్ రెడ్డి, శాసన సభ్యులు, భువనగిరి గారి ఆదేశాల మేరకుఎలిమినేటి క్రిష్ణారెడ్డి



అధ్యక్షులుభువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ శ్రీ బానోతు శంకర్ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది.

# జాతీయ బాలిక దినోత్సవం, పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ,

అంతర్జాతీయ విద్య, జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నాయకులు భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అరకాల రమేష్, ఆవిడపు రవితేజ, అజయ్, వార్డు సభ్యులు కిరణ్యబాబు, ఐత అనూష - నరేష్, సాయి తేజ గౌడ్, ప్రసాద్, బానేష్, సమ్మయ్య పాల్గొన్నారు



**తర్నికల్ తండా గ్రామం పంచాయితీ నూతన సర్పంచ్ గ ఎన్నికైనటువంటి ఆంగోత్ లచ్చు నాయక్ గెలిచిన నెల రోజులోనే తర్నికల్ తండా 1 వార్డ్ లో సీసీ రోడ్ పనులను ప్రారంభించి తండాను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తున్నారు తర్నికల్ తండా ప్రజలు సర్పంచ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు**



# రథసప్తమి సందర్భంగా ప్రత్యేక అభిషేకం

**మల్కాజ్గిరి మల్లికార్జున స్వామి దేవాలయంలో 108 కలశాలతో పూజలు**

రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం 25వ తేదీన ఉదయం 6 గంటలకు మల్కాజ్గిరి మల్లికార్జున నగర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం (మల్లన్న ఆలయం) లో శ్రీ సూర్య నారాయణ మూర్తికి ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా లోక కల్యాణార్థం 108 కలశాలతో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అభిషేకంలో శ్రీ గణేశుడు, శ్రీ



శివుడు, బ్రహ్మారాంబికా దేవి, శ్రీ విష్ణువు, నంది, కాలభైరవ స్వామి అనుగ్రహంతో పూజలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పూజా లేదా అభిషేక టికెట్ అవసరం లేదని, భక్తులందరూ స్వేచ్ఛగా పాల్గొనవచ్చని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు తప్పనిసరిగా దుస్తుల నియమాలను పాటించాలని సూచించారు. పురుషులు పంచె (ధోతీ), మహిళలు చీర, అవివాహిత యువతులు లంగా ఓణీ ధరించి హాజరుకావాలని కోరారు. భక్తులందరూ ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# సూరారం మెయిన్ రోడ్డుపై ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్

» ఐదేళ్లుగా ప్రజల ఆందోళన -- తక్షణమే తొలగించాలని విద్యుత్ అధికారులకు వినతి

**సూరారం, జనవరి 24 భారతీయ వెలుగు**

సూరారం మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్థానిక ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ప్రమాదంగా మారిందని పర్యావరణ ప్రేమికుడు కొల్ల రవీందర్ ముదిరాజ్ స్థానిక ప్రజలతో కలిసి గత ఐదేళ్లుగా విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీలను కలిపే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో రోజూ వందలాది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్డుకు అత్యంత




సమీపంలో ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ ఎప్పుడైనా పెను ప్రమాదానికి దారితీయవచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్‌ను తక్షణమే తొలగించి సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ శాఖ అధికారులు ఏఈ వీరేశం, డీఈ శ్రీనివాస్‌తో పాటు స్థానిక



కార్పొరేటర్‌కు కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. గతంలో ఇదే ట్రాన్స్ఫార్మర్‌కు ఒక లారీ ఢీకొట్టిన ఘటన కూడా చోటుచేసుకున్నట్లు పేర్కొంటూ, దానికి సంబంధించిన ఆనవాళ్లను అధికారులకు చూపించారు. ఈ సమస్యపై ప్రజావాణి కార్యక్రమాల్లోనూ, విద్యుత్ శాఖ కార్యాలయాల్లోనూ గత ఐదేళ్లుగా పలుమార్లు ఫిర్యాదులు అందజేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకునే విధానం కాకుండా, ప్రమాదం జరగకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

పర్యావరణ ప్రేమికుడు కొల్ల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఈ ట్రాన్స్ఫార్మర్ కారణంగా ఎప్పటికప్పుడు వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ట్రాన్స్ఫార్మర్‌ను వెంటనే తొలగించి ఎలాంటి ప్రమాదం జరగని సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే స్థానికుల సహకారంతో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్థానికులు కృష్ణారెడ్డి, రాజు, హుస్సేన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారిన ఈ ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్‌పై అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా.. అన్న ప్రశ్న స్థానికుల్లో

## కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

**గజ్వేల్ జనవరి 24,భారతీయ వెలుగు**



గజ్వేల్ పట్టణానికి చెందిన ఉపల సతీష్ కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో కల్యాణ్ కార్ నర్సింగరావు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు చూసి బీఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని కోరడం జరిగింది. బల్దియా ఎన్నికలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యవేక్షణలో ఇక్కడ అభ్యర్థులను గుర్తించి గెలిపించుకోవడం జరుగుతుంది అన్నారు. నేడు కాంగ్రెస్ బీజేపీ పార్టీలు యూరియా అందించకుండా రైతు భరోసా ఇయ్యకుండా గురుకులాలని గాలికి వదిలేసి బోనస్ బోగస్ చేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని అన్నారు. బీఆర్ఎస్ హయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ,24 గంటల కరెంటు 2000 ఆసరా పించన్లు కళ్యాణ లక్ష్మి,కేసీఆర్ కిట్ వంటి కార్యక్రమాలతో సంక్షేమాభివృద్ధి పనులు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమలు చూసి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మద్ది రాజిరెడ్డి, పాల రమేష్ గౌడ్, అహ్మద్, హనుమంత రెడ్డి, శివ కుమార్, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్, నరేందర్, తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు డ్యుయెల్ డెస్క్ బెంచీల అందజేత



**గజ్వేల్ జనవరి 24, భారతీయ వెలుగు**

సామాజిక భాద్యత లో భాగంగా రాణే (మద్రాస్) లిమిటెడ్ -దీజణ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో సుమారు 70 వేలు విలువగల 10 స్కూల్ డెస్క్ లను సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం దాతర్పల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల, (వీరారా) అందజేసి సేవా భావాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ దివ్య రాజ్ కుమార్ మాట్లాడుతూ కంపెనీ చేస్తున్న సేవలను ఎంతో అభినందినయం అని తెలియజేసినారు. ఈ కార్యక్రమాల ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించినట్లయితే పిల్లలు తమ చదువుల పట్ల ఎంతో శ్రద్ధతో చదివి వారు ఉన్నత శిఖరాలను అందుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీ వీర్ భద్రయ్య మాట్లాడుతూ పిల్లలందరూ, పాఠశాలలో సరియైన వసతులు కల్పించినట్లయితే విద్యార్థులకు చదువులపై మరింత శ్రద్ధతో చదువుకొని జీవితంలో ఉన్నతులుగా ఎదగడానికి దోహదపడునని ఆకాంక్షించారు. అలాగే ముందు ముందు కంపెనీ తరుపున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామని తెలియజేసినారు, స్కూల్ హెచ్ఎం జీవన్ రెడ్డి కంపెనీ చేస్తున్న సేవలను కొనియాడుతూ ముందు మరిన్ని సేవలను చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతూ, ఈ స్కూల్ లో చదివే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మరింత నాణ్యమైన విద్యను అందిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ ఎన్ వేణుగోపాల్, హెచ్ ఆర్ డిప్యూటీ మేనేజర్ కె. సురేందర్ రెడ్డి, హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ వై. వేణు కుమార్, యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.స్వామి, కె.రాజగోపాల్, గ్రామ ఉప సర్పంచి నాగలక్ష్మి అరవింద్ పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొనడం జరిగినది

### నేటితరం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణతో మీడియా

# పోలీస్ అనుబంధానికి బలం

» ప్రజా అవగాహన, శాంతి భద్రతల పరిరక్షణలో మీడియా పాత్ర అనివార్యం : జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేష్

**జీడిమెట్ల, జనవరి 24 భారతీయ వెలుగు**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో శనివారం నేటితరం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీస్ శాఖతో పాటు బాధ్యతాయుతమైన మీడియా సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలకు చట్టాలు, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించడం ద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఈ దిశగా దినపత్రికలు ముందుండి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా, సమాజహిత అంశాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో మీడియా పాత్ర మరింత బలోపేతం కావాలని సూచించారు. నేటితరం దినపత్రిక ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ, సామాన్య ప్రజల గొంతుకగా నిలుస్తోందని ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేష్ ప్రశంసించారు. పోలీస్ శాఖ--మీడియా మధ్య సమన్వయం మరింత బలపడితే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నేటితరం దినపత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మీ శ్రీనివాస్ యాసర్ల, సీనియర్ పాత్రికేయులు దుర్గారావు, నాగబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ యాదవ్ న్యాయవాదిపై దాడి అమానుషం

**గజ్వేల్ జనవరి 24,భారతీయ వెలుగు**



సిద్దిపేట జిల్లా కేంద్రంలో న్యాయవాది అశోక్ యాదవ్ పై ప్రత్యర్థి క్లయింట్ చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం గజ్వేల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరిస్తూ కోర్టు ముందు నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమైందని, ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రతి నిత్యం ప్రజల పక్షాన పోరాడే న్యాయవాది పట్ల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రత్యర్థి క్లయింట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జనరల్ సెక్రటరీ కందుకూరి కరుణాకర్, వైస్ ప్రెసిడెంట్ పి. నరేష్ చారి, పార్థసారథి రాజు, నాగిరెడ్డి,ఎన్నెల్లి స్వామి, సి హెచ్ శ్రీనివాస్, పాండవుల కనకయ్య, రామకృష్ణ, వెంకట్, సుధాకర్, ఎనగుర్తి యాదగిరి, ఇర్ఫాన్, చారి, సురేందర్, నరేందర్ రామయ్య న్యాయవాదులు పాల్గొన్నారు

# అనారోగ్య బాధితులకు సీఎం ఆర్ ఎఫ్ భరోసా

– కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇద్దరికి రూ.4 లక్షల ఎల్‌ఓసి పత్రాల పంపిణీ

**కుత్బుల్లాపూర్, జనవరి 24: భారతీయ వెలుగు**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సీఎం సహాయనిధి (జవీ=ఖీ) నిజమైన ఆపద్బాంధవుగా మారిందని బిఆర్ఎస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. శనివారం చింతల్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసి (ూూజ) పత్రాలను ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ ప్రాంతానికి చెందిన సిహెచ్ శ్రీనివాస్ (తండ్రి: నాగయ్య) కు




రూ. 2.00 లక్షలు, రంగారెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన కడియాల ఆనంద్ కుమార్ (తండ్రి: మాధవ్) కు రూ. 2.00 లక్షల ఆర్థిక సహాయం సీఎం సహాయనిధి నుంచి మంజూరైనట్లు నాయకులు తెలిపారు. ఈ సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల విషయంలో ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ---ప్రజల కష్టాల్లో సీఎం సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నిధి అందేలా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, కార్తీక్ గౌడ్, ఎర్వ సాయికిరణ్ (బంటి), తేజ యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలిన





**గజ్వేల్ జనవరి 24, భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను మున్సిపల్ కమీషనర్ ఆర్ వెంకటగోపాల్ సిఐ రవికుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తి చేయాలని కమీషనర్ సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఓ టి పి డి ఓ అలాగే టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు

### తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ భవనంలో

# నేటితరం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

» ప్రజాస్వామ్యానికి మీడియా వెన్నెముక -- శ్రీనివాస్ రెడ్డి

» కార్మిక వర్గం గొంతుకగా మీడియా నిలవాలి -- మహమ్మద్ యూసఫ్

**హైదరాబాద్, జనవరి 25 భారతీయ వెలుగు**

నేటితరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ భవనంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ యూసఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొని




క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,

“ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టే ప్రధాన స్థంభాల్లో మీడియా ఒకటి అన్నారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యత జర్నలిస్టులపై ఉంది అన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తూ సమాజానికి సరైన దిశానిర్దేశం చేయాలి” అని అన్నారు.

అలాగే ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ యూసఫ్ మాట్లాడుతూ,

“కార్మిక వర్గం హక్కుల పరిరక్షణలో మీడియా పాత్ర అత్యంత కీలకం అని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు, వారి జీవన పరిస్థితులను ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యత పత్రికలపై ఉంది అని తెలిపారు. నేటితరం దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి నిరంతరం సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను” అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నేటితరం తెలుగు దినపత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీ శ్రీనివాస్ యాసర్ల, సీనియర్ జర్నలిస్టులు నాగబాబు, దుర్గారావు తో పాటు కార్మిక సంఘాల నాయకులు, మీడియా అకాడమీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంధం సుధాకర్ గౌడ్ కుటుంబానికి బిఆర్ఎస్ నేతల అండ

» మాతృమూర్తి వెంకట నర్సమ్మ మృతికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జీడిమెట్ల, జనవరి24 భారతీయ వెలుగు**



132--జీడిమెట్ల డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సుధాకర్ గౌడ్ మాతృమూర్తి గంధం వెంకట నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ కాలనీలోని సుధాకర్ గౌడ్ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, వెంకట నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గంధం సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, తోకల నాగేష్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, జయం చారి, రమేష్ పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు సత్య శ్రవణ్, కృష్ణ గౌడ్, సర్వేశ్వరరావు, జగదీశ్వరరావు, మల్లేష్, పి.ఎస్. రమేష్, వెంకట్ రెడ్డి, సుబ్బారావు, టీ. బసంత్, శ్రీరాములు, దుర్గరాజు, బ్రహ్మం, రాజేశ్వర్ రెడ్డి తదితరులు హాజరై మృతురాలికి నివాళులర్పించారు.

### కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలి

# శ్రీగణేష్ దీక్షకు కూన శ్రీశైలం గౌడ్ సంఘీభావం

▪ న్యాయసమ్మతమైన డిమాండ్‌కు కాంగ్రెస్ పూర్తి అండ -- ఐదు రోజులుగా కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని సందర్శించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జనవరి 24 భారతీయ వెలుగు**

కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న డిమాండ్‌తో ఐదు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ మద్దతు ప్రకటించారు. శుక్రవారం శ్రీగణేష్ చేపడుతున్న దీక్షా శిబిరాన్ని కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న డిమాండ్ పూర్తిగా న్యాయసమ్మతమైనదని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఇంటి అనుమతులు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి




కనీస మౌలిక వసతులు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం జిహెచ్ఎంసిలో విలీనమేనని స్పష్టం చేశారు. ఒకప్పుడు నగరానికి శివారులో ఉన్న కంటోన్మెంట్ ప్రాంతం, నగర విస్తరణతో నేడు జిహెచ్ఎంసి పరిధిలో భాగమైందని ఆయన గుర్తు చేశారు. అందువల్ల కేంద్ర



ప్రభుత్వం తక్షణమే స్పందించి కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేసే వరకు జరిగే ప్రతి పోరాటంలో తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ కూడా అండగా నిలుస్తుందని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131